విశాలాంధ్ర
ప్రకాశం
బాపట్ల
బుధవారం 12 ఫిబ్రవరి 2025
8 పేజీలు

అసాంఘిక కార్యకలాపాలు ఉపేక్షించేది లేదు

రిసార్ట్స్, లాడ్జీలు, హోటల్స్‌లో పోలీసుల విస్తృత తనిఖీలు

విశాలాంధ్ర -బాపట్ల : జిల్లా ఎస్పీ తుషార్ డూడి ఆదేశాలతో జిల్లా పరిధిలోని రిసార్ట్స్, లాడ్జీలు, హోటల్స్, దాబాలపై పోలీసులు విస్తృత తనిఖీలు నిర్వాహించారు. రికార్డులను పరిశీలించి నిర్వాహుకులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా పోలీసులు మాట్లాడుతూ నేరాలను నియంత్రించడానికి, అసాంఘిక, చట్ట వ్యతిరేక కార్యకలాపాలను కట్టడి చేయడానికి ముందస్తు చర్యలలో భాగంగా రిసార్ట్స్, లాడ్జీలు, హోటల్స్, దాబాలు, రెస్టారెంట్‌లను తనిఖీ చేస్తున్నామన్నారు. రికార్డులను పరిశీలించి ఇతర ప్రాంతాల నుండి వచ్చి బస చేస్తున్న వారి సమాచారం తెలుసుకోవడం జరిగిందన్నారు. వారిలో గతంలో నేరాలకు పాల్పడిన వారు ఎవరైన ఉన్నారనే సమాచారాన్ని సేకరించడం జరిగిందన్నారు. హోటళ్ళు, లాడ్జీలు, రిసార్ట్సలలో బస చెయ్యడానికి వచ్చే వారి గుర్తింపు కార్డులను తనిఖీ చేసి, వారి వివరాలు క్షుణ్ణంగా

మిగతా 2 లో ...

రీ సర్వేలో లోపాలు రానివ్వొద్దు

అధికారులతో కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా



విశాలాంధ్ర - సంతనూతలపాడు : భూముల రీసర్వేలో లోపాలు ఉండకూడదని జిల్లా కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా స్పష్టం చేశారు. మంగళవారం కలెక్టర్ సంతనూతలపాడు మండలంలోని ఎం.వేములపాడు గ్రామంలో పర్యటించారు. ఈ గ్రామంలో జరుగుతున్న రీ సర్వేను పరిశీలించారు. 400కు పైగా ఎకరాలను ఆ గ్రామంలో సర్వే చేసినట్లు విలేజ్ బౌండరీ కూడా చేశామని, ప్రభుత్వ బూముల సర్వే కూడా 50శాతం పూర్తి అయిందని అధికారులు కలెక్టర్‌కు తెలిపారు. అనంతరం కలెక్టర్ స్పందిస్తూ ఎంతమంది రైతులకు సంబంధించిన భూములను ఈరోజు సర్వే చేశారు?.. ఎన్ని టీములు ఫీల్డ్ విజిట్లో ఉన్నాయి?... అని అధికారులను అడిగారు. ఏడుగురు రైతులకు సంబంధించిన 30 ఎకరాలను సర్వే చేశామని అధికారులు చెప్పారు. దీనితో ఆర్డీవో శ్రీమతి లక్ష్మీ ప్రసన్న ద్వారా ఇద్దరు రైతులకు ఫోన్ చేయించారు. ఎన్ని రోజుల ముందుగా సర్వేకు సంబంధించిన నోటీసులు ఇచ్చారు?... మీ సమక్షంలోనే భూములను సర్వే చేశారా?... అని ఆర్డీవో ద్వారా ఆరా తీశారు. 5 టీములకుగాను ఒక్క టీము మాత్రమే ఫీల్డ్ లో ఉన్నట్లు తెలుసుకున్న కలెక్టర్... మిగిలిన నాలుగు టీములకు షోకాజు నోటీసులు జారీచేయాలని సర్వే శాఖ సహాయ సంచాలకులు .గౌస్ భాషాను ఆదేశించారు. అనంతరం ఎం.వేములపాడు సచివాలయాన్ని కలెక్టర్ తనిఖీ చేశారు. భూముల రికార్డులకు సంబంధించిన ఆన్లైన్ వెబ్ సైటును పరిశీలించారు. భూముల మ్యుటేషన్ విషయంలో నిబంధనలు ఉల్లంఘించరాదని అధికారులకు ఆమె స్పష్టం చేశారు. ఈ సందర్భంగా అక్కడకు వచ్చిన రైతులతో కలెక్టర్ మాట్లాడారు. అనంతరం తహసీల్దారు కార్యాలయాన్ని కూడా ఆమె తనిఖీ చేశారు. ఈ పర్యటనలో కలెక్టర్ వెంట తహసీల్దారు ఆదిలక్ష్మి, మండల సర్వేయర్, ఇతర సిబ్బంది ఉన్నారు.

ఆదివాసీలకు ఆధార్ కార్డులు ఇవ్వాలి

సీపీఐ నాయకుల డిమాండ్

విశాలాంధ్ర-ఒంగోలు : ఒంగోలు నగరంలో ఆదివాసీలకు ఆధార్ కార్డులు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ ఎస్టీ కార్పోరేషన్ కార్యాలయం వద్ద సీపీఐ ఒంగోలు నగర సమితి ఆధ్వర్యంలో మంగళవారం ఆందోళన చేపట్టారు. కార్యక్రమం ఉద్దేశించి సీపీఐ నగర సహాయ కార్యదర్శి శ్రీరామ్ శ్రీనివాసరావు మాట్లాడుతూ 73 సంవత్సరాలు దాటిన ఎక్కడ వేసిన గొంగడి అక్కడే అన్నట్టుగా వారి జీవనశైలి ఉందన్నారు. ఒంగోలు నగరంలో ఆదివాసీలకు ఆధార్ కార్డు లేకపోవడం బాధాకరమని, ఎలాంటి పథకాలు రావని గిరిజన సంక్షేమ శాఖ గిరిజన కాలనీలు గుర్తించి స్పెషల్ డ్రైవ్ ఏర్పాటు చేసి ఆధార్ కార్డులు వంటివి ఇప్పించాలని డిమాండ్ చేశారు. జీవనోపాధి లేక యానాది కులస్తులు హాస్పిటల్స్ లో ప్రైవేట్ స్కూళ్లలో స్కావెంజర్స్ గా పని చేస్తున్నారని, వారి కులవృత్తుల ప్రకారం ఉపాధి చేకూర్చాలని కోరారు. వారి కుల కులవృత్తుల ఆధారంగా వారి జీవనోపాధి మెరుగుపడేలా తగు చర్యలు తీసుకోవాలని, గిరిజన సంక్షేమ అధికారిని కోరారు. సోషల్ వెల్ఫేర్ డిడి లక్ష్మానాయక్, ఎస్టీ కార్పొరేషన్ వరలక్ష్మి ఇరువురు మాట్లాడుతూ కలెక్టర్ దృష్టికి సమస్యలను తీసుకెళ్లి త్వరగా పరిష్కారం చేస్తామని హామీ ఇచ్చారు. తదుపరి ఆదివాసీలతో మాట్లాడి వారిస్థితిగతులను అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో సీపీఐ నగర కార్యదర్శి కొత్తకోట వెంకటేశ్వర్లు, జిల్లా నాయకులు కె వీరారెడ్డి, గిరిజనులు పాల్గొన్నారు.

పొగాకు రైతుల అభివృద్ధికి కృషి చేస్తాం

2లో

చెత్త వ్యర్థాలు తొలగింపు

విశాలాంధ్ర -బాపట్ల : 'పరిసరాలు కంపు పురపాలక కార్యాలయం ఇంపు' అని 'విశాలాంధ్ర'లో ప్రచురితమైన కథనానికి బాపట్ల మున్సిపల్ కమిషనర్ రఘునాధరెడ్డి స్పందించారు. బాపట్ల పట్టణంలో పలు వీధుల్లో చెత్తవ్యర్థాలు తొలగించలేదని ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని కథనం మంగళవారం ప్రచురితమైంది. దీంతో ఆయా ప్రదేశాల్లో ఉన్న చెత్తను శానిటరీ ఇన్‌స్పెక్టర్ సీహెచ్ కరుణ నేతృత్వంలో సిబ్బందిచే చెత్త వ్యర్థాలను తొలగించి బ్లీచింగ్ చల్లారు. ప్రజలు పరసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని ఎక్కడపడితే అక్కడ చెత్తను వేయరాదని తెలిపారు. క్లీన్ బాపట్లకు బాపట్ల పు:ర ప్రజలు సహకరించాలని మున్సిపల్ కమిషనర్ రఘునాధరెడ్డి కోరారు.

పొగాకు రైతుల అభివృద్ధికి కృషి చేస్తాం

జీపిఐ సంస్థ చైర్పర్సన్ మేనేజింగ్ డైరెక్టర్ బీనా మోడీ

విశాలాంధ్ర-ముండ్లమూరు : పొగాకు సాగు చేసిన రైతుల సంక్షేమం కొరకు జిపిఐ సంస్థ కృషి చేస్తుందని ఆ సంస్థ చైర్ పర్సన్ మరియు మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ బినా మోడీ అన్నారు. మండలంలోని చిన్న ఉల్లగల్లు గ్రామంలో మంగళవారం పొగాకు రైతులతో కంపెనీ అభివృద్ధి పై సమావేశం నిర్వహించారు. ముందుగా కంపెనీ బృందానికి ఉల్లగల్లు గ్రామానికి కుంట పేరమ్మ పుష్పగుచ్చం అందజేశారు. ఇండియాలోనే ప్రముఖ సంస్థఒకటైన మోడీ ఎంటర్ప్రైజెస్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ బి నా మోడీ కంపెనీ బృందంతో రైతులతో మాట్లాడారు. రైతు సాధికారతకు అవసరమైన అన్ని రకాల చర్యలు చేపడతమన్నారు. రైతులకు కావాల్సిన యాంత్రిక పనిముట్లు అందజేశారు. తదుపరి దర్శి వ్యవసాయ మార్కెటింగ్ యార్డులో జిపిఐ అభివృద్ధి చేసిన జీవవైవిధ్య కేంద్రాన్ని సందర్శించారు. అదేవిధంగా చందలూరు ఉన్నత పాఠశాలను సందర్శించి విద్యార్థులతో మమేకమై పాఠశాల అభివృద్ధికి కావలసిన అన్ని సదుపాయాలు అందిస్తామన్నారు. విద్యార్థులు కష్టపడి చదివి అన్ని రంగాల్లో ముందుండాలని సూచించారు. జిపిఐ కంపెనీ సీఈవో శారద అగర్వాల్, సి సి ఓ సిదార్ద్ చావ్లా, ఎస్‌విపి డీఏస్ జితేంద్ర కుమార్, జీఎం ఎం ప్రభాకర్ రావు పాల్గొన్నారు.

మాన్యం ఆక్రమించిన దుండగులను అరెస్టు చేయాలి : నీలం

విశాలాంధ్ర-ఒంగోలు : సంతనూతలపాడులో మాదిగ మాన్యం కొనుక్కున్నామని భూ ఆక్రమణకు పాల్పడిన వైసీపీ రెడ్ల ముఠాను అరెస్టు చేయాలని, మాదిగ మాన్యం బొమ్మల చెంచయ్య వారసులకి స్వాధీనం చేయాలని దళిత హక్కుల పరిరక్షణ సమితి అధ్యక్షులు నీలం నాగేంద్రరావు డిమాండ్ చేశారు. మంగళవారం కలెక్టరేట్ వద్ద మాదిగ మాన్యం భూమి వారసులతో కలిసి ఆందోళన చేశారు. నీలం మాట్లాడుతూ మండల కేంద్రమైన సంత నూతలపాడులో సర్వేనెంబర్ 306లో 19.15 సెంట్ల మాదిగమాన్యం కాస్త కాలక్రమంలో ఒకటిన్నర ఎకరాగా మిగి లిందన్నారు. బొమ్మల చెంచయ్య మనుమలు ఐదుగురికి ఒక ఎకరా 58 సెంట్లు భూమి ఉంది. అయితే ఈ భూమిపై హక్కులేని చెంచయ్య తమ్ముడైన నాగయ్య అమ్మాడని దొంగ డాక్యుమెంట్స్ సృష్టించి, ఈ ఒక ఎకరా 58 సెంట్లు కాచేయటానికి దుంప సంగ్రామరెడ్డి, రవీంద్ర రెడ్డి, కోటిరెడ్డి కుట్ర చేశారన్నారు.

ఉపేక్షించేది లేదు

(మొదటిపేజీ తరువాయి)

నమోదు చేసుకోవాలని నిర్వాహకులకు సూచించారు. ఎక్కడి నుంచి వస్తున్నారు, ఏ పని మీద వచ్చారు, ఎన్ని రోజులు పాటు బస చేస్తారు వంటి వివరాలను క్షుణ్ణంగా రికార్డులలో పొందు పరచాలన్నారు. ఎవరైనా వివరాలను వెల్లడించడానికి నిరాకరిస్తే వెంటనే స్థానికి పోలీసులకు సమాచారం అందించాలన్నారు. వచ్చి పోయే వారు స్పష్టంగా కనిపించే విధంగా నిర్వాహకులు తగిన విధంగా సీసీ కెమెరాలు ఏర్పాటు చెయ్యాలన్నారు. ఎవరైనా అనుమానాస్పదంగా వ్యవహరిస్తున్నా, అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడడానికి అవకాశం ఉన్న అట్టి వారికి ఆశ్రయం కల్పించరాదన్నారు. చట్ట వ్యతిరేక కార్యకలాపాలు చోటు చేసుకుంటే వాటి యాజమాన్యంపై కూడా చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అసాంఘిక కార్యాలపాలను, నేరాలను కట్టడి చేసే ఉద్దేశంతో తరచు సోదాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. నేర నియంత్రణలో పోలీస్ శాఖ తీసుకుంటున్న చర్యలకు ప్రజలు, నిర్వాహకులు సహకరించాలని సూచించారు. అవాంఛనీయ ఘటనలు జరుగుతున్నా, జరిగే అవకాశం ఉన్న వెంటనే సంబంధిత పోలీసులకు సమాచారం అందించాలని, (లేదా) డయల్ 112 కు కాల్ చేసి సమాచారం అందజేయాలన్నారు. సమాచారం తెలిపిన వారి వివరాలను గోప్యంగా ఉంచుతామని వివరించారు.

పెండింగ్ కేసులను వేగంగా పరిష్కరించాలి

జిల్లా ఎస్పీ ఏఆర్ దామోదర్

విశాలాంధ్ర-నాగులుప్పలపాడు,మద్దిపాడు : సాధారణ తనిఖీల్లో భాగంగా ఒంగోలు రూరల్ సర్కిల్‌లోని నాగులుప్పలపాడు, మద్దిపాడు పోలీస్ స్టేషన్‌లను మంగళవారం జిల్లా ఎస్పీ ఏఆర్ దామోదర్ తనిఖీ చేసారు. ముందుగా స్టేషన్ ఆవరణాన్ని, పోలీస్ క్వార్టర్స్‌ను క్షుణ్ణంగా పరిశీలించారు. అనంతరం పోలీసు స్టేషన్‌లోని వివిధ రూములను, ఉమెన్ హెల్ప్ డెస్క్, వివిధ కేసుల్లో సీజ్ చేయబడిన వాహనాలను పరిశీలించారు. యన్.జి పాడు, మద్దిపాడు పోలీసు స్టేషన్లకు సంబంధించిన గ్రేవ్/నాన్ గ్రేవ్ కేసులు, దొంగతనాలు, రోడ్డు ప్రమాదాలు, ఇతర కేసుల యొక్క సిడి ఫైల్స్‌ను, పలు రిజిస్టర్‌లను క్షుణ్ణంగా పరిశీలించారు. విచారణ దశలో ఉన్న లాంగ్ పెండింగ్ కేసులు, కేసుల్లో పురోగతి, దర్యాప్తు ఏ విధంగా జరుగుతున్నది మొదలగు అంశాలను గూర్చి ఆరా తీసి సదరు కేసుల ఛేదింపునకు దోహదపడే దర్యాప్తు విధానాలపై పోలీసులకు ఎస్పీ దిశానిర్దేశం చేసారు. పోలీసు స్టేషన్ పరిధిలో నేర, శాంతి భద్రతల పరిస్థితి గురించి, ఎక్కువగా జరిగే నేరాలపై ఆరా తీశారు. రోడ్డు ప్రమాదాల నివారణ, దొంగతనాల కట్టడి, 174 సీఆర్‌పీసీ కేసులు, మిస్సింగ్ కేసులు, మహిళలు, చిన్న పిల్లలపై జరిగే నేరాలు, అసాంఘిక కార్యకలాపాల నియంత్రణపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. పాత నేరస్థులు, వారి కార్యకలాపాలపై ప్రత్యేక నిఘా ఉంచాలని, స్టేషన్ పరిధిలో ఏదైనా అనుకోని ఘటనలు జరగకుండా తగిన ముందస్తు చర్యలు తీసుకోవాలన్నారు. మిస్సింగ్ కేసులోని బంధువులతో జిల్లా ఎస్పీ స్వయంగా మాట్లాడి వివరాలు అడిగి తెలుసుకున్నారు. మిస్సింగ్ కేసులను త్వరగా పరిష్కరించేందుకు ప్రత్యేక దృష్టిసారించాలని, మిస్సింగ్ కేసు నమోదైన వెంటనే ప్రత్యేక టీమ్‌లను ఏర్పాటు చేసి, అదృశ్యమైన వారి ఆచూకీ కనుగొనడంలో అధునాతన విధానాలు అనుసరించాలని, మిస్సింగ్ కేసులలో ఎంత వేగంగా విచారణ జరిపితే అంత తొందరగా ట్రేస్ చెయ్యగలమని, కావున మిస్సింగ్ కేసులలో అలసత్వం వహించవద్దని అధికారులను హెచ్చరించారు. ముందుగా ఎస్పీ నాగులుప్పలపాడులోని పోలీస్ శాఖకు చెందిన 2.14 సెంట్ల స్థలమును జిల్లా ఎస్పీ పరిశీలించారు. స్థలానికి ఇరువైపులా ఆక్రమణలు తొలగించి రెవెన్యూ శాఖ సహాయంతో హద్దులు ఏర్పరచాలని, ముళ్ళ చెట్లు తొలగించి స్థలం చుట్టూ కంచె వేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్పీ వెంట ఒంగోలు డిఎస్పీ ఆర్.శ్రీనివాసరావు, ఎఆర్ డిఎస్పీ కె.శ్రీనివాసరావు, ఆర్ఐ సీతారామిరెడ్డి, నాగులుప్పలపాడు ఎస్సై శ్రీకాంత్, పోలీసు సిబ్బంది ఉన్నారు.

ఎండ్లూరు సచివాలయం ఆకస్మిక తనిఖీ

విశాలాంధ్ర-సంతనూతలపాడు : మండలంలోని ఎండ్లూరు గ్రామ సచివాలయాన్ని జిల్లా పరిషత్ సీఈవో బి చిరంజీవి మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. మిస్సింగ్ సిటిజన్స్, నాన్ రెసిడెంట్ ఏపీ, క్యాప్చరింగ్ హౌసెస్, చైల్డ్ ఆధార్ సర్వేలను నూరు శాతం పూర్తి చేయాలని సచివాలయ సిబ్బందిని ఆయన ఆదేశించారు. సచివాలయ సిబ్బంది పనితీరుపై ఆయన సమీక్షించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో డి.సురేష్ బాబు, సచివాలయం కార్యదర్శి పి రవికుమార్, సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

ఉరివేసుకొని మహిళ మృతి

విశాలాంధ్ర-కురిచేడు : స్థానిక షాదీ ఖానా అతి సమీపంలో నివాసముంటున్న పెద్దిశెట్టి శ్రీదేవి తన నివాసం ఉంటున్న ఇంటిలో చీరతో ఉరి వేసుకుని మృతి చెందిన సంఘటన మంగళవారం ఉదయం చోటు చేసుకుంది. తెలిసిన వివరాల ప్రకారం శావల్యపురానికి చెందిన శ్రీదేవి కురిచేడు గ్రామానికి చెందిన పెద్ది శెట్టి సాంబయ్యకి ఇచ్చి సుమారు 15 సంవత్సరాల క్రితం వివాహం జరిపారు. వ్యవసాయ పనులు చేసుకుంటూ జీవనం సాగిస్తున్నారు. ఈ నేపథ్యంలో మంగళవారం ఉదయం సాంబయ్య తల్లిదండ్రులు ఇంటి నుండి పొగాకు పనులకు వెళ్లారు. ఇంట్లో ఒక్కతే ఉన్న పెద్ది శెట్టి శ్రీదేవి 37 ఉదయము ఇంటిలో ఉరి వేసుకొని మృతి చెందింది. భర్త సాంబయ్య వచ్చి చూసేసరికి తలుపు లోపల గడి వేసుకున్న విషయం గమనించి కిటికీలో నుంచి చూడగ చీరకు వేలాడుతున్నట్లు గమనించి తలుపు తెరిచి చూసేసరికి అప్పటికే మృతి చెంది ఉన్నది శ్రీదేవి తల్లిదండ్రులు విషయం తెలుసుకొని కురిచేడుకు వచ్చి స్థానిక పోలీస్ స్టేషన్లో శ్రీదేవి అత్తమామల భర్తపై ఫిర్యాదు చేశారు. ఎస్ఐ ఎం శివ కేసు నమోదు చేసి శవాన్ని పోస్టు మార్టం నిమిత్తం దర్శి ప్రభుత్వ వైద్యశాలకు తరలించి దర్యాప్తు చేస్తున్నారు.

గ్రామాల్లో పొలం పిలుస్తోంది

విశాలాంధ్ర-నాగులుప్పలపాడు :

నాగులుప్పలపాడు మండలంలో మంగళవారం ఈదుమూడి, మద్దిరాల ముప్పాళ్ళ గ్రామాలలో వ్యవసాయ శాఖ మరియు అనుబంధ శాఖల అధికారులు పొలం పిలుస్తుంది కార్యక్రమం నిర్వహించారు. మండల వ్యవసాయ అధికారి పి.వెంకట్రావు మాట్లాడుతూ మండలంలో స్వంత భూమి గల ప్రతి రైతుకు 11 అంకెల ప్రత్యేక విశిష్ట గుర్తింపు సంఖ్య ఇవ్వటం జరుగు తుందన్నారు. వ్యవసాయ సేవలను సులభతరం చేసి పారదర్శకంగా మరింత అందుబాటులోకి తీసుకురావడం దీని ముఖ్య ఉద్దేశం అని తెలిపారు. ప్రభుత్వ పథకాలు,సబ్సిడీలు ఇతర వ్యవసాయ సంబంధిత సేవలు అయినటువంటి పీఎం కిసాన్, అన్నదాత సుఖీభవ, పంటల బీమా, వడ్డీపై పంట రుణాలు, రాయితీపై యంత్ర పరికరాలు,బిందు మరియు తుంపర సేద్యం రాయితీ, పెట్టుబడి సాయం,పంట రుణాలు మొదలైన సేవలు పొందటానికి ఈ సంఖ్య అధికారికంగా గుర్తింపుగా పనిచేస్తుందని తెలియజేశారు. ఈ పంటనమోదు గడువు ఫిబ్రవరి 15వ తేది తో ముగుస్తున్నందున అందరూ రైతులు వేసిన పంటలను ఈ పంటలో నమోదు చేసుకోవాల్సిందిగా తెలిపారుఈకార్యక్రమంలో వ్యవసాయ సహాయకులు రైతులు పాల్గొన్నారు.

విద్యుత్ విజిలెన్స్ అధికారులు ఆకస్మిక తనిఖీ

విశాలాంధ్ర-పీసీపల్లి :

పీసీపల్లి మండలంలో మంగళవారం విద్యుత్ విజిలెన్స్ అధికారులు ఆకస్మిక తనిఖీలు చేపట్టారు. విజిలెన్స్ ఎగ్జిక్యూటర్ ఇంజనీర్ బి హైమావతి కనిగిరి ఎగ్జిక్యూటర్ ఇంజనీర్ ఏ వీరయ్య కనిగిరి ఏడిఈ పి ఉమాకాంత్ పామూరు ఏడిఈ కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో 27 బృందాలుగా ఏర్పడి మండలంలో దాడులు నిర్వహించారు. తక్కువ లోడుకు సర్వీస్ తీసుకొని అదనపు లోడు వాడుతున్న 55 సర్వీసులకు రూ. 2,11,500 రూపాయలు ఒక కేటగిరీ తీసుకొని వేరొక కేటగిరీకి వాడుకుంటున్న ఐదు సర్వీసులకు రూ 32 వేల రూపాయలు మీటర్ లేకుండా ఉన్న పది సర్వీసులకు రూ 7500 తో కలుపుకొని మొత్తం 2 లక్షల 56 వేల రూపాయలు అపరాధ రుసుం అందించినట్లు విద్యుత్ ఏఐ లక్ష్మీ రాజేష్ తెలిపారు. ఈ సందర్భంగా విద్యుత్ సార్యానికి పాల్పడితే కఠిన చర్యలు తీసుకోవడంతో పాటు కేసు నమోదు చేయడం జరుగుతుందని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో కనిగిరి నియోజకవర్గం లోని 6 మండలాల ఏఈలు విద్యుత్ సిబ్బంది పాల్గొన్నారు.

బాలల హక్కులను పరిరక్షించాలి

విశాలాంధ్ర-ఒంగోలు :

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బాలల హక్కుల కమిషన్ సభ్యురాలు బత్తుల పద్మావతి ప్రకాశం జిల్లా ఎన్.జి. పాడు మండలంలోని వివిధ పాఠశాల లను అంగన్వాడి కేంద్రాలు మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. తనిఖీల్లో భాగంగా ఆమె ఎన్.జి. పాడు మండలంలోని చేకూరపాడు ఎస్‌వీఎస్ఓట ఉన్నత పాఠశాలలో గైర్హాజరైనటువంటి విద్యార్థులను 05 శాతం గుర్తించారు. పాఠశాలలో డ్రాపౌట్స్ తగ్గేలా చర్యలు చేపట్టాలని ఆమె ఉపాధ్యాయులను ఆదేశించారు. అనంతరం మధ్యాహ్న భోజన పథకాన్ని ఆమె పరిశీలించారు. మధ్యాహ్న భోజన పథకంలో పూర్తి విద్యార్థులు భోజనం చేస్తున్నట్లు ఆమె గుర్తించారు. అనంతరం రాగి పిండి కోడిగుడ్ల స్టాక్ నిలవలతో పాటుగా స్టాక్ రిజిస్టర్‌లను ఆమె పరిశీలించారు. తదుపరి తెలుగు వ్యాసరచనపై పరీక్ష పెట్టడం జరిగింది. ప్రతిభ చూపిన విద్యార్థులకు విద్యార్థులకు బహుమతులు ఇచ్చారు. అనంతరం గ్రామంలో ఉన్నటువంటి ఎస్సీ, ఓసీ అంగన్వాడీ కేంద్రాన్ని పరిశీలించారు. సందర్భంగా బాలింతలు గర్భవతులు ఇచ్చే పోషకహారా కిట్టు లు పరిశీలించారు. అనంతరం అంగన్వాడీ కేంద్రంలో ఎంత మంది విద్యార్థులు ఉన్నారు అనేదానికి సంబంధించి పూర్తి రికార్డులను పరిశీలించి అంగన్వాడి తగు సూచనలు సలహాలు ఇచ్చారు. అలాగే అంగన్వాడి కేంద్రంలో ఉన్నటువంటి చిన్నారుల ఎత్తులు బరువులను పరిశీలించారు. ప్రభుత్వం విద్యార్థులకు అందించే పోషకాహారాన్ని టైం టు టై మెనూ ప్రకారం పిల్లలకు భోజనం పీపీ1 మరియు పీపీ2 అందించాలని అన్నారు. అనంతరం మండలంలోని మద్దిరాలపాడు ఎస్సీ అంగన్వాడి కేంద్రాన్ని పరిశీలించి అక్కడ రికార్డులను పరిశీలించారు. గర్భిణులకు బాలింత లకు పౌష్టికాహారం కిట్స్‌ని అందించారు. అదేవిధంగా అనుమతి లేకుండా సూర్య హై స్కూల్ నడుపుతునారు అని స్కూల్ యజమాన్యంకు నోటీసు ఈవాలి అని డీఈఓని ఆదేశించటం జరిగింది. ఈ పర్యటనలో ఆమె వెంట ఎస్ డబ్ల్యు వీరాంజ నేయులు, మహిళా పోలీసులు పాల్గొన్నారు.

పేదల ఆరోగ్యానికి భరోసా.. సీఎం సహాయనిధి

ఎమ్మెల్యే ముత్తుముల

విశాలాంధ్ర-గిద్దలూరు : అనారోగ్య పరిస్థితులతో ఆర్థికంగా సతమతమవుతున్న గిద్దలూరు నియోజకవర్గంలోని పేదలకు ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి ఆర్థిక సాయం అందించి తామున్నామని భరోసా కల్పించారు. గిద్దలూరు శాసనసభ్యులు ముత్తుముల అశోక్ రెడ్డి ఆర్థిక సమస్యలతో ఆరోగ్య చికిత్సకు ఇబ్బంది పడుతున్న 77 మంది పేదలకు ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి రూ. 77,46,864-00 లక్షల రూపాయలు మంజూరు చేయించి గిద్దలూరు పట్టణంలోని తెలుగుదేశం ఎస్. ఎస్ ప్లాజాలో ఎమ్మెల్యే అశోక్ రెడ్డి చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పేద ప్రజలకు ఏ ఆరోగ్య సమస్య వచ్చిన ఎన్డీయే ప్రభుత్వం అండగా ఉంటుందని, నియోజకవర్గంలో ప్రజలకు ఏ ఆరోగ్య సమస్య వచ్చిన తనకు తెలియచేస్తే, ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కారం చేస్తానన్నారు. నియోజకవర్గంలో 135 మందికి రూ.1,69,04,941లు మంజూరు చేసి చెక్కులు అందచేశామన్నారు. ఎన్డీయే ప్రభుత్వం చేసిన మంచిని ప్రతి ఒక్కరూ గుర్తు ఉంచుకోవాలని పేదలకు మేలు చేయటమే తమ లక్ష్యమన్నారు. చెక్కులు తీసుకున్న లబ్ధిదారులు మాట్లాడుతూ తమకు ఆరోగ్య సమస్య వచ్చిందని తెలుపగానే వెంటనే స్పందించి తమకు భరోసానిచ్చిన ఎమ్మెల్యే అశోక్ రెడ్డికి, సీఎం చంద్రబాబుకి హృదయపూర్వక ధన్యవాదములు తెలియచేశారు. ఈ కార్యక్రమంలో గిద్దలూరు జడ్పీటీసీ సభ్యులు బుడతా మధుసూదన్ యాదవ్, మండల పార్టీ అధ్యక్షులు మార్తాల సుబ్బారెడ్డి, సయ్యద్ శానేశావలి, బండ్లమూడి ఆంజనేయులు, తోట శ్రీనివాసులు, సొరెడ్డి మోహన్ రెడ్డి, కటికే యోగనంద్, బోనేని వెంకటేశ్వర్లు మండల నాయకులు పాల్గొన్నారు.

రైతులకు సూచనలు

విశాలాంధ్ర-పెద్ద దోర్నాల : దోర్నాల మండలంలోని చిన్నదోర్నాల, జమ్మిదోర్నాల గ్రామాలలో వ్యవసాయ శాఖ వారు పొలం పిలుస్తోంది కార్యక్రమం మంగళవారం నిర్వహించారు. వ్యవసాయ అధికారి డి.జవహర్ లాల్ నాయక్ పాల్గొని రైతులు సాగు చేసిన మిరప, టమాటో పంటలను సందర్శించి రైతులకు పలు సూచనలు చేశారు. అలాగే వ్యవసాయ శాఖ ద్వారా అమలు అవుతున్న ఈ పంట నమోదు, భూ ఆధారిత రైతు గుర్తింపు కార్డుల గురించి అవగాహనా కల్పించి, వెబ్ ల్యాండ్ ద్వారా భూమి ఉన్న ప్రతి ఒక రైతు మీ గ్రామ వ్యవసాయ సహాయకులు ద్వారా రైతు గుర్తింపు కార్డు నమోదు చేసుకోవాలని తెలిపారు. నమోదు చేసుకొనుటకు పట్టాదారు పాసు పుస్తకం నకలు, ఆధార్ కార్డు, మొబైల్ నెంబర్ తీసుకొని రైతు సేవా కేంద్రం నందు నమోదు చేసుకోవాలని రైతులకు తెలియజేసారు. ఈ కార్యక్రమం లోచైతన్య కుమార రాజేంద్ర ప్రసాద్, రైతులు పాల్గొన్నారు.

గుండెపోటుపై రోగులకు అవగాహన

విశాలాంధ్ర-పెద్దదోర్నాల : పెద్ద దోర్నాల మండలం ప్రభుత్వ సామాజిక ఆరోగ్య కేంద్రం నందు వైద్యుల ఆధ్వర్యంలో గుండెపోటు పై రోగులకు అవగాహన కార్యక్రమం మంగళవారం నిర్వహించారు. ఈ మేరకు వైద్యులు మాట్లాడుతూ పట్టణ, గ్రామీణ ప్రాంత ప్రజలకు గుండె నొప్పితో ప్రాణాలు కోల్పో రాదనే ఉద్దేశంతో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం స్టేమి చికిత్సతో గుండెకు భరోసానిస్తుందని తెలిపారు. అలాగే చాతిలో నొప్పి రావడం ఎడమ చేయి భుజం లాగడం ఉన్నట్టుండి ఆయాసం పెరగడం స్పృహ తప్పి పడిపోవడం వంటివి గుండెపోటుకు సంకేతాలు అన్నారు. ఈ లక్షణాలను గుర్తించిన వెంటనే రక్తనాళాలు మూసుకుపోయిన మొదటి కొన్ని గంటల్లోనే చికిత్స పొందిన రోగులు బతికే అవకాశం ఎక్కువగా ఉంటుందని రోగిని ప్రభుత్వ వైద్యశాలకు తీసుకొని వస్తే వైద్యులు తగు పరీక్షలు నిర్వహించి జిల్లాలో ఉన్నటువంటి గుండె వైద్యులను సంప్రదించి వెంటనే వారికి 45 వేల రూపాయల విలువ చేసే టెనిక్టీ ప్లస్ ఇంజక్షన్ వేస్తారన్నరని, ఇది రక్తం గడ్డ కట్టకుండా పనిచేస్తుందన్నారా అనంతరం రోగి కోలుకున్నాక ఒంగోలులోని ప్రభుత్వాసుపత్రికి మెరుగైన వైద్యం కోసం రెఫర్ చేస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో హాస్పిటల్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ నాగ మహేశ్వరి, డాక్టర్ మెర్సి ప్రియాంక, డాక్టర్ ఆంజనేయులు, డాక్టర్ లావణ్య, ఫార్మసిస్ట్ వెంకట పిచ్చిరెడ్డి, హెడ్ నర్స్ ఎలిజిబెత్, వైద్యశాల సిబ్బంది పాల్గొన్నారు.

దేవలూటి శంకర్‌కి సన్మానం

విశాలాంధ్ర-పెద్ద దోర్నాల : తెలంగాణ రాష్ట్ర పర్యటనకు వచ్చిన రజక విద్యా సేవా సంక్షేమ సంఘం ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణ రాష్ట్రాల అధ్యక్షులు దేవలూటి శంకర్‌ని రజక సంఘం కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి ఘనంగా సన్మానించారు. తెలంగాణ రజక రిజర్వేషన్ సమితి రాష్ట్ర అధ్యక్షులు గోపి, రజక, రాష్ట్ర గౌరవ అధ్యక్షులు కోడిపుంజుల చంద్రయ్య, తెలంగాణ రజక రిజర్వేషన్ సమితి విద్యార్థి విభాగం అధ్యక్షులు బస్వరాజ్, శంకర్‌ని. పూలమాలలతో ,శాలువాలతో మెమొంటోలతో, ఘనంగా సన్మానించారు. రెండు రాష్ట్రాలలో మీరు చేస్తున్న విద్యా కార్యక్రమాలు చాలా బాగున్నాయని, వాటిని భవిష్యత్తులోనూ పేద విద్యార్థులకు సహకరించే ఉన్నాయని విధంగా వారు కొనియాడారు.

పచ్చిరొట్ట పైర్ల సాగుపై అవగాహన

విశాలాంధ్ర-కొమరోలు : కొమరోలు మండలంలో అయ్యవారిపల్లి మరియు ఎర్రంశెట్టివారిపల్లి గ్రామాలలో మండల వ్యవసాయాధికారి కె.రాజశ్రీ ఆధ్వర్యంలో "పొలం పిలుస్తోంది" కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గిద్దలూరు సహాయ వ్యవసాయ సంచాలకులు డి.బాలాజీ నాయక్ పచ్చిరొట్ట పైర్ల సాగు ఆవశ్యకత గురించి రైతులకు తెలియజేశారు. భూమిని సారవంతం చేసేందుకు రసాయనకు ఎరువులను తగ్గించి పచ్చిరొట్టపైర్లు వంటివి సాగు చేసి, పూత దశలో కలియదున్నాలని రైతులకు తెలిపారు. అనంతరం భూమిగల రైతులందరూ తప్పనిసరిగా రైతు విశిష్ట సంఖ్యను పొందాలని తెలియజేశారు. మండల వ్యవసాయాధికారి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ సహకారంతో కేంద్ర ప్రభుత్వము తీసుకొచ్చిన "ఫార్మర్ రిజిస్ట్రీ " కార్యక్రమాన్ని గురించి రైతులకు వివరించి, దీని ద్వారా ప్రతి రైతుకు ప్రత్యేక గుర్తింపు సంఖ్యను (ఐడి నంబర్) కేటాయించటం జరుగుతుందని తెలిపారు.

రైతులు విశిష్ట సంఖ్య నమోదు చేయించుకోవాలి

విశాలాంధ్ర-వెలిగండ్ల : రైతులు వ్యవసాయ శాఖ ద్వారా ప్రత్యేక గుర్తింపు సంఖ్యను పొందాలని వ్యవసాయ సంచాలకులు ఈవి రమణ సూచించారు. మంగళవారం మండలంలో వెలిగండ్ల, కంకణంపాడు గ్రామాలలో పొలం పిలుస్తోంది కార్యక్రమాన్ని వ్యవసాయ అధికారి రంగా కృష్ణ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ ప్రతి రైతు రైతు విశిష్ట సంఖ్య నమోదు (ఫార్మర్ రిజిస్ట్రేషన్) చేపించుకోవాలని తెలియపరిచారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తున్న ఫార్మర్ రిజిస్ట్రీ చేపించుకొనుటకు ప్రతి రైతు తమ సమీప రైతు సేవా కేంద్రాలలో తమ వ్యవసాయ సిబ్బందిని సంప్రదించాలని తెలిపారు. ఆధార్ కార్డు వలె ప్రతి రైతుకు కూడా రైతు గుర్తింపు సంఖ్యను 11 అంకెలతో ఇవ్వనున్నట్లు తెలిపారు. శనగ పంటలో సస్యరక్షణ చర్యలు సూచించారు. ఈ కార్యక్రమంలో వీఏఏలు రైతులు పాల్గొన్నారు.

ప్రతిభ చూపిన విద్వాన్ స్కూల్ విద్యార్థిని

విశాలాంధ్ర-రాచర్ల : వేదిక్ గణిత పరీక్ష పోటీల్లో రాచర్ల మండలంలోని విద్వాన్ స్కూల్ విద్యార్థిని ప్రతిభ కనబరిచారు. రాష్ట్ర స్థాయిలో విజయవాడలో జరిగిన ఈ పోటీలో విజేతగా విద్వాన్ హైస్కూల్ విద్యార్థిని కె.ప్రవళిక విజయం సాధించింది. వివిధ విభాగాల్లో జరిగిన వేదిక్ గణిత పోటీ పరీక్షల్లో 8వ తరగతి విద్యార్థిని కె.ప్రవళిక సత్తా చాటింది. నిర్వాహకుల చేతుల మీదుగా రైజింగ్ అవార్డు అందించారు. ఈ విజయానికి కారణమైన ఉపాధ్యాయ బృందాన్ని, విజేతలను స్కూల్ కరెస్పాండెంట్ జి.పాండురంగా రెడ్డి అభినందించారు.

మహిళల అభివృద్ధికి కృషి చేస్తా : కాలే మధు కుమారి

విశాలాంధ్ర-పొన్నలూరు : స్థానిక వెలుగు కార్యాలయంలో మంగళవారం పొదుపు సంఘాల లీడర్లకు సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో అన్ని డ్వాక్రా గ్రూపు సంఘాల లీడర్లు మండల మహిళా సమైక్య అధ్యక్షురాలుగా కాలే మధు కుమారిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సమావేశంలో మధు కుమారి మాట్లాడుతూ నన్ను మండల మహిళా సమైక్య అధ్యక్షులుగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నందుకు మిక్కిలి సంతోషంగా ఉన్నదని ఆమె అన్నారు, పార్టీలకు అతీతంగా సహాయ సహకారాలు ఉంటాయని ఆమె తెలిపారు. మహిళల అభివృద్ధికి కృషి చేస్తానని తెలిపారు. కార్యక్రమంలో ఏపీఎం శ్రీనివాసులు, సీసీలు, డ్వాక్రా మహిళలు పాల్గొన్నారు. అనంతరం సాంఘిక సంక్షేమ శాఖ మంత్రివర్యులు డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి నివాసానికి వెళ్లి పుష్పగుచ్ఛం ఇచ్చి శాలువా కప్పి నాకు మండల మహిళ సమైక్య అధ్యక్షురాలుగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నందుకు గాను అభినందనలు తెలియజేస్తున్నాను అని ఆమె అన్నారు ఈ కార్యక్రమంలో చెన్నిపాడు గ్రామానికి చెందిన కాలే నరేంద్ర, తిరుపాలు టిడిపి నాయకులు పాల్గొన్నారు.

ప్రజల సమస్యలను పరిష్కరించాలి

విశాలాంధ్ర-ముండ్లమూరు : గ్రామాల్లో ప్రజలు వివిధ రకాల ప్రభుత్వ పథకాల కోసం దరఖాస్తు చేసుకున్న అర్జీల సమస్యలను పరిష్కరించాలని ఎంపీడీవో ఆర్.జనార్దన్ అన్నారు. శంకరాపురం గ్రామ సచివాలయాన్ని మంగళవారం ఆయన సందర్శించారు. ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం వివిధ రకాల పథకాలు అమలు చేసిందని ఆ పథకాల కోసం ప్రజలు దరఖాస్తు చేసుకున్నారని, ఆ దరఖాస్తులు అన్నింటిని రికార్డులలో నమోదు చేయాలన్నారు. ప్రతి ఉద్యోగి బయోమెట్రిక్ హాజరు తప్పనిసరిగా వేయాలన్నారు. 100శాతం అటెండెన్స్ ఉండేలా చూసుకోవాలని తగు సూచనలు చేశారు.

రీ సర్వే అర్జీలు పరిష్కరించాలి

విశాలాంధ్ర-ముండ్లమూరు : ఇటీవల జరిగిన రెవెన్యూ సదస్సుల అర్జీలు, భూముల రీ సర్వే వివరాలు త్వరిత గతిన పరిష్కరించాలని స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ జాన్సన్ పేర్కొన్నారు. స్థానిక తహసీల్దార్ కార్యాలయాన్ని మంగళవారం ఆయన సందర్శించారు. సిబ్బందితో మాట్లాడుతూ రెవెన్యూ సదస్సులో పలు రకాల సమస్యల కోసం అర్జీలు వచ్చాయని వాటిలో ఎంత మేర పరిశీలించారో తెలియజేయాలన్నారు. గ్రామాల్లో భూముల రీ సర్వే జరిగిందని ఎంతమందికి సమస్యలు పరిష్కరించా రో వారి వివరాలు తెలియజేయాలన్నారు. సమస్యలను ఎప్పటికప్పుడు గుర్తించి పరిష్కరించాలన్నారు. అనంతరం రెవెన్యూ రికార్డులను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ ఎల్ లక్ష్మీనారాయణ, డిప్యూటీ తహసీల్దార్ ఆర్ శ్రీకాంత్, మండల సర్వేయర్ సిహెచ్ కోటమరాజు, సీనియర్ అసిస్టెంట్ పి శేషగిరిరావు, జూనియర్ అసిస్టెంట్ వి.కృష్ణ ప్రసాద్ పాల్గొన్నారు.

రైతులకు విశిష్ట గుర్తింపు సంఖ్య తప్పనిసరి

వ్యవసాయ అధికారి ప్రసన్న రంగ లక్ష్మి

విశాలాంధ్ర-కొనకనమిట్ల : పొలం కలిగియున్న ప్రతి రైతుకు విశిష్ట గుర్తింపు సంఖ్య కలిగి ఉండాలని మండల వ్యవసాయ అధికారిని కే.ప్రసన్న రంగ లక్ష్మి పేర్కొన్నారు. మంగళవారం మండలంలోని చింతకుంట్ల సిద్దవరం గ్రామాల్లోని రైతు సేవా కేంద్రాల్లో పొలం పిలుస్తుంది కార్యక్రమం నిర్వహించి, ఆయా గ్రామాలలోని రైతులకు విశిష్ట గుర్తింపు సంఖ్యను నమోదు చేయించి ఆ సంకె యొక్క ప్రాముఖ్యతను గురించి వివరించారు. మండలంలోని రైతు సేవా కేంద్రాల్లో ఆ గ్రామాల వ్యవసాయ సహాయకుల వద్ద రైతులు వారి ఆధార్ కార్డు, పట్టాదారు పాస్ పుస్తకం, ఫోన్ నెంబరు తీసుకుని వెళ్లి తప్పనిసరిగా రిజిస్ట్రేషన్ చేయించుకోవాలని కోరారు. ఇకపై 11 అంకెలు గల విశిష్ట గుర్తింపు సంఖ్య కలిగి ఉన్న రైతులకే ప్రభుత్వ పథకాలైన పీఎం కిసాన్, అన్నదాత సుఖీభవ, వడ్డీ రాయితీ వ్యవసాయ యాంత్రీకరణ పరికరాలు, రాయితీపై సూక్ష్మ పోషకాలు, సూక్ష్మశ్శేద్యం పై రాయితీ వంటి ప్రభుత్వ పథకాలు వర్తిస్తాయని ఆమె వివరించారు. రైతులందరూ ఈ విశిష్ట గుర్తింపు సంఖ్యను రిజిస్ట్రేషన్ చేయించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల గ్రామ వ్యవసాయ సహాయకులు వై.సరస్వతి, జి.గంగయ్య పాల్గొన్నారు.

ఆధార్ తరహాలో గుర్తింపు సంఖ్య

విశాలాంధ్ర-పొన్నలూరు : రైతులకు ఆధార్ తరహాలో విశిష్ట గుర్తింపు సంఖ్య కేటాయించాలని ప్రభుత్వం నిర్ణయించింది. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న రాయితీ పథకాలు సేవలు ఇకపై ఈ సంఖ్య ఉన్న రైతులకు మాత్రమే వర్తింపజేస్తారు. వ్యవసాయ రంగాన్ని పూర్తిగా ఆధునికరణ చేయుటకు కేంద్ర ప్రభుత్వం రైతులకు 11 అంకెల ప్రత్యేక విశిష్ట గుర్తింపు సంఖ్య ఆధార కార్డు తరహాలో రైతులకు అందించనుంది. పొలం ఉన్న ప్రతి రైతు కూడా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల వివిధ పథకాలు రాయితులు పొందాలంటే 11 అంకెల విశిష్ట సంఖ్య నమోదు(ఫార్మర్ రిజిస్ట్రీ) తప్పనిసరిగా నమోదు చేసుకోవాలి. రైతులు 11 అంకెల విశిష్ట నమోదు సంఖ్యను పూర్తి చేసుకుంటే వారికి పీఎం కిసాన్, అన్నదాత సుఖీభవ, పంట బీమా, పంట రుణాలపై వడ్డీ రాయితీ, రాయితీపై వ్యవసాయ యంత్ర పరికరాలు, ఐపిపై సూక్ష్మ పోషకాలు, సూక్ష్మ సేద్యం పై రాయితీ, రుణాలు, పెట్టుబడి సాయం రైతులకు ప్రభుత్వ పథకాలు వర్తిస్తాయి. నమోదు చేసుకునే విధానం ఆధార్ నెంబర్, ఆధార్ అనుసంధారిక ఫోన్, భూమి రికార్డులు వివరములు(పట్టాదారి పాసు బుక్) ఉంటే నమోదు చేసుకోవచ్చు. ప్రతి ఒక్క రైతు 11 అంకెల విశిష్ట సంఖ్య నమోదు చేసుకోవాలని మండల వ్యవసాయ అధికారి టి.పూర్ణచంద్రరావు వ్యవసాయ కార్యాలయంలో మంగళవారం రైతులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సంబంధించిన అధికారులు రైతులు పాల్గొన్నారు.

మేమింతే.. మారమంతే

- ప్రయాణికుల లగేజ్ బస్సుల్లో ఎక్కించుకునేందుకు నిరాకరణ
- కనిగిరి డిపోలో పలువురు డ్రైవర్లు కండక్టర్ల అత్యుత్సాహం
- ఆర్టీసీ ఉన్నతాధికారుల ఆదేశాలు భేఖాతరు
- ప్రభుత్వ ఆదాయానికి గండి

విశాలాంధ్ర-పిసీపల్లి :
కనిగిరి డిపోలో విధులు నిర్వహిస్తున్న పలువురు కండక్టర్లు డ్రైవర్లు హాయిర్ బస్ డ్రైవర్ల ప్రవర్తనతో ఆర్టీసీ ఆదాయానికి భారీగా గండి పడుతుంది. ప్రయాణికులే ఆర్టీసీ సంస్థకు వెన్నుముక అనే అంశాన్ని మర్చిపోయి ప్రయాణికులను హేళన చేస్తూ కొందరు డ్రైవర్లు కండక్టర్లు దురుసుగా ప్రవర్తిస్తూ ఆర్టీసీ సంస్థకు నష్టం తెస్తున్నారు. వివరాల్లోకి వెళితే కనిగిరి ఆర్టీసీ డిపోకు చెందిన ఏబీ39యుడబ్ల్యు 2489 నెంబర్ గల హయర్ బస్ సర్వీస్ మంగళవారం మధ్యాహ్నం 12 గంటలకు కనిగిరి నుంచి కందుకూరు వెళుతూ పెద అలవలపాడు బస్టాండ్‌లో ఆగింది. అప్పటికే ఓ ప్రయాణికుడు కందుకూరు వెళ్లేందుకు 20 కిలోల బియ్యం బస్తాలు 5 బస్సులో వేసుకుని కందుకూరి వెళ్ళేందుకు సిద్ధంగా ఉన్నాడు. బస్సు వచ్చి అలవలపాడు బస్ స్టాప్‌లో ఆగడంతో హడావుడిగా ప్రయాణికుడు బియ్యం బస్తాలను బస్సులోకి ఎక్కిస్తుండగా అంతలోనే డ్రైవర్ కండక్టర్ జోక్యం చేసుకొని ఈ బస్సులో లగేజ్ వేసేందుకు కుదరదు. టైరు ఉన్న బస్సులోనే లగేజ్ వేసుకొని రావాలి అంటూ ప్రయాణికున్ని బలవంతంగా కిందికి దింపేశారు. బస్సులో కాకపోయినా డిక్కీలోనైనా లగేజ్ వేసుకోండి అని కండక్టర్‌ను ప్రయాణికుడు వేడుకోగా ఈ బస్సులో లగేజ్ వేసుకునేందుకు కుదరనే కుదరదు అంటూ సమాధానమిచ్చారు. ఏ బస్సులోనైనా లగేజ్ వేసుకోవచ్చు కదా అని ప్రయాణికుడు బస్సులో లగేజ్ తీసుకొని పోము అని ఖరాకండిగా వాదించడంతో ఇక చేసేది మిన్నుకుండిపోయాడు. ఆ ప్రయాణికుడు కొంతసేపు నిరీక్షించి ఆటోను మాట్లాడుకుని రూ.1000 రూపాయలు బాడుగ చెల్లించి బియ్యం బస్తాలను కందుకూరుకు తీసుకుని వెళ్లారు. ఈ తతంగాన్ని అంతా గమనిస్తున్న అక్కడ ఉన్న ప్రయాణికులు సైతం డ్రైవర్ కండక్టర్ తీరుతో ముక్కున వేలువేసుకోవలసిన పరిస్థితి ఏర్పడింది. ప్రయాణికులను ప్రయాణికుల లగేజ్‌ను గౌరవంగా పలకరిస్తూ బస్ లోనికి ఎక్కించుకోవాల్సిన ఆర్టీసీ డ్రైవర్లు, కండక్టర్లే ప్రయాణికులపై దురుసుగా ప్రవర్తిస్తుండడంతో ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. జరిగిన విషయాన్ని కొందరు ప్రయాణికులు విశాలాంధ్ర విలేకరుకు తెలియజేశారు. ఈ విషయంపై కనిగిరి ఆర్టీసీ డిపో మేనేజర్ ను విశాలాంధ్ర విలేఖరి చరవాణిలో వివరణ కోరగా కార్గోలో మీ లగేజ్‌ను బుక్ చేసుకుని పంపించుకోవాలంటూ ఉచిత సలహా ఇచ్చారు. ప్రస్తుతం పట్టణంలలోనే కార్గో సేవలు నడుస్తున్నాయని మరి పెద అలవలపాడులో కార్గో సేవలు కొనసాగిస్తున్నారా కొనసాగిస్తే ఎక్కడ కొనసాగిస్తున్నారు తెలియజేయాలంటూ డిఎంను అడగగా సమాధానం ఇవ్వలేదు. విచారణ చేస్తాం అంటూ సున్నితంగా ఫోన్ కట్ చేయడంతో ఆర్టీసీ అధికారుల తీరు బట్టలయింది. ఈ విషయంపై ఒంగోలు ఏపీఎస్ఆర్టీసీ రీజినల్ మేనేజర్‌ను వివరణ కోరగా ప్రయాణికులే ఆర్టీసీ సంస్థకు వెన్నెముకని ఏ బస్సులోనైనా పరిమితిని అనుసరించి లగేజ్ ఎక్కించుకోవచ్చునని పరిమితి దాటితే టికెట్ కొట్టించాల్సిన అవసరం ఉంటుందని తెలియజేశారు. వెంటనే స్పందించిన రీజినల్ మేనేజర్ సమస్యపై విచారణ చేసి అత్యుత్సాహం ప్రదర్శించిన డ్రైవర్ కండక్టర్‌పై చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలియజేశారు.

వ్యవసాయ రంగాన్ని ఆధునీకరించాలి

విశాలాంధ్ర-కురిచేడు : మండలంలోని బోధనంపాడు, పొట్లపాడు గ్రామాలలో మండల వ్యవసాయ అధికారి పి.మధుబాబు అధ్యక్షతన మంగళవారం పొలం పిలుస్తుంది కార్యక్రమం నిర్వహించారు. 11 అంకెల ప్రత్యేక విశిష్ట గుర్తింపు సంఖ్య గురించి కొన్ని విషయాలను వివరించారు. వ్యవసాయ రంగాన్ని పూర్తిగా ఆధునీకరణ చేయుటకు కేంద్ర ప్రభుత్వం రైతులకు 11 అంకెల ప్రత్యేక విశిష్ట గుర్తింపు సంఖ్య ఆధార్ కార్డు తరహాలో రైతులకు అందించనుంది. పొలం ఉన్న ప్రతి రైతు కూడా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వివిధ పథకాలు రాయతీలు పొందాలంటే ఈ 11 అంకెల విశిష్ట సంఖ్య నమోదు తప్పనిసరిగా చేయించుకొనవలెను. రాష్ట్రములోని భూమి గల ప్రతి రైతుకు ఒక ప్రత్యేక రైతు గుర్తింపు సంకన ఇవ్వడం ద్వారా వ్యవసాయ సేవలను సులభతరం చేసి పారదర్శకంగా మరింత అందుబాటులోనికి తీసుకుని రావడం ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశం అన్నారు. పంట రుణాలపై వడ్డీ రాయితీ రాయితీపై వ్యవసాయ యంత్ర పరికరాలు రాయతీపై సూక్ష్మ పోషకాలు సూక్ష్మ సేద్యం పై రాయితీ పంట రుణాలు పెట్టుబడి సాయం రైతులు నమోదు విధానం ఆధార్ నెంబర్ ఆధార్ అనుసంధారిక ఫోను భూమి రికార్డుల వివరాలు పట్టదు ఇవన్నీ తీసుకొని రైతు కేంద్రాలలో ఉన్నటువంటి గ్రామ సహాయకులు సంప్రదించి నమోదు చేయించుకోవాలని తెలియజేయడమైనది.

పోలీస్ స్టేషన్‌లో డీఎస్పీ ఆకస్మిక తనిఖీ

విశాలాంధ్ర - సింగరాయకొండ : నేర నియంత్రణలో భాగంగా సింగరాయకొండ మండల పరిధిలోని పోలీస్ స్టేషన్ ను మంగళవారం ఆకస్మిక తనిఖీ చేసిన ఒంగోలు డిఎస్పి రాయపాటి శ్రీనివాసరావు. ఈ నేపథ్యంలో సింగరాయకొండ పోలీస్స్టేషన్ సందర్శించి పోలీస్ సిబ్బందికి ప్రతి ఒక్క సిబ్బంది పబ్లిక్ని అవేర్నెస్ కల్పించి సీసీ కెమెరాలు ఏర్పాటు చేయవలసిందిగా అలాగే ఫిర్యాదు దారుల పట్ల గౌరవంగా ఉంటూ వారి సమస్యలను త్వరతగతిన పరిష్కరించేలాగా చూడాలని సిబ్బందికి నిర్దేశించడం అయినది ఈ కార్య క్రమంలో సిఐ సింగరాయకొండ సిహెచ్ హజరతయ్య సింగరాయకొండ ఎస్సై బి మహేంద్ర పాల్గొన్నారు.

పండిత్ దీనదయాళ్‌కు నివాళులు

విశాలాంధ్ర-పామూరు రూరల్ : స్థానిక బిజేపి కార్యాలయం లో పండిట్ దీనదయాళ్ ఉపాధ్యాయ 57 వ వేడుకలను మంగళవారం నిర్వహించారు. ముందుగా దీనదయాళ్ చిత్రపటానికి పూలమాలలతో ఘన నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో కొండిశెట్టి వెంకటరమణయ్య, ఉమ్మడిశెట్టి శ్రీను, సింగరాజు శివకృష్ణ, పెరమణ విజయకుమారా చారి, కొప్పరపు వెంకట సుబ్బారావు, జాజం చిన సుబ్బయ్య, కొత్తూరు వెంకట హరగోపాల్, దేవిశెట్టి పవన్ కుమార్, పాడే అరవింద్, పందిటి శ్రీనివాసులు పాల్గొన్నారు.

అనుమతి లేని ప్రాంతాల్లో వ్యర్థాలు వేయొద్దు

విశాలాంధ్ర - కనిగిరి:
ఆర్ అండ్ బి, మైనింగ్ అధికారులు, గ్రానైట్ యజమానులతో మంగళవారం స్థానిక అమరావతి గ్రౌండ్ నందు ఎమ్మెల్యే ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి సమావేశం నిర్వహించడం జరిగింది. ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజలకు అసౌకర్యం కలిగించకుండా నిర్దేశించిన నియమావళి ప్రకారం గ్రానైట్ వ్యర్థాలను అనుమతించిన ప్రాంతాలలోనే వెయ్యాలని అనుమతి లేని ప్రాంతాలలో ఈ వ్యర్థాలను వేయవద్దని గ్రానైట్ వ్యర్థాలను ఎక్కడ పడితే అక్కడ వేయడం వల్ల ప్రజలకు ఇబ్బందులు కలుగుతాయని అంతేకాకుండా పరిసరాల పర్యావరణం దెబ్బతింటుందని మైనింగ్ శాఖ, ఆర్అండ్‌బి అధికారులు ఈ విషయంలో మరింత కఠినంగా వ్యవహరించాలని అవసరమైన చర్యలు తీసుకోవాలని సూచించారు. గ్రానైట్ యజమానులు కూడా ప్రభుత్వ నిబంధనలను పాటించి వ్యర్థాలను వర్గీకరించి తగిన ప్రదేశాల్లోనే వేయాలని ప్రభుత్వ నిబంధనలను ఉల్లంఘించి ఎక్కడపడితే అక్కడ వ్యర్థాలను వేసే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ సమావేశంలో మైనింగ్, ఆర్అండ్‌బి అధికారులు మరియు గ్రానైట్ ఫ్యాక్టరీ యజమానులు పాల్గొనడం జరిగింది.

అద్దంకి నాగేశ్వరరావుకు పుట్టం రాజు కళా పురస్కారం

విశాలాంధ్ర - అద్దంకి : అభినవ శ్రీహరిగా పేరుగాంచిన అద్దంకి (తన్నీరు) నాగేశ్వరరావుకు పుట్టమరాజు బుల్లయ్య రామలక్ష్మమ్మల కళా పురస్కారం ప్రధానం చేయనున్నట్లు ట్రస్టు అధ్యక్షులు పుట్టం రాజు శ్రీరామచంద్రమూర్తి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. పురస్కారాన్ని ఈనెల 16న పుట్టం రాజు కళాక్షేత్రంలో నిర్వహించనున్న వేడుకలలో ప్రధానం చేయనున్నట్లు ఆయన తెలిపారు.

మణికేశ్వరంలో ప్రత్యేక ఆధార్ శిబిరం

విశాలాంధ్ర - అద్దంకి : విద్యుత్ శాఖ మంత్రి గొట్టి పాటి రవికుమార్ చొరవతో మండలంలోని మణికేశ్వరం గ్రామంలో మంగళవారం ప్రత్యేక ఆధార్ శిబిరాన్ని అధికారులు ఏర్పాటు చేశారు. గ్రామంలో అంగన్వాడి కేంద్రాలలోని చిన్నారులకు కొత్త ఆధార్ కార్డులు, ఆధార్ కార్డులకు సవరణలకు సంబంధించి, ఫోన్ నెంబర్ లింకులకు సంబంధించి సేవలను గ్రామస్తులు ఉపయోగించుకున్నారు.

దివ్యాంగ పింఛన్ల పునఃపరిశీలన

విశాలాంధ్ర - చెరుకుపల్లి : మండల పరిధిలో 1607 మంది వికలాంగ పింఛన్లు పొందుతున్నారని మండల అభివృద్ధి అధికారి షేక్ మహబూబ్ సుభాని అన్నారు. మంగళవారం సచివాలయ సంక్షేమ సహాయకులతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పింఛన్లు పొందుతున్న వారిలో 683 మంది శారీరక అంగ వైకల్యం కలిగిన వారు 117 మంది కంటి చూపు లోపం కలిగిన వారు 297 మంది వినికిడి లోపం కలిగిన వారు మానసిక రుగ్మతలు కలిగిన వారు 330 మంది నెలకు రూ. 6000లు చొప్పున పింఛన్లు తీసుకుంటున్నారన్నారు. బుధవారం నుండి కంటి చూపు లోపం ఉన్నవారికి బాపట్ల ఏరియా హాస్పిటల్లో, వినికిడి లోపం ఉన్నవారికి తెనాలి ఏరియా హాస్పిటల్లో పునఃపరిశీలన చేస్తారని తెలిపారు. రోజుకు 25 మంది చొప్పున పరీక్షల నిర్వహిస్తారన్నారు. వీరందరికీ ఏ రోజు ఎక్కడ పరీక్షలు నిర్వహించేది తెలుపుతూ నోటీసులు ఇస్తారని అన్నారు. సచివాలయ సంక్షేమ సహాయకులతో సమావేశం ఏర్పాటు చేసి వారికి కేటాయించిన తేదీల ప్రకారం హాజరు అయ్యేలా చర్యలు చేపట్టాలని ఆదేశించామన్నారు.

తెలుగు ప్రజల మనసుల్లోనే ఘంటసాల

విశాలాంధ్ర - చీరాల : తరాలు మారిన ఘంటసాల తెలుగు వారి హృదయాల్లో నిలిచే ఉంటారని చీరాల ఘంటసాల విగ్రహ నిర్మాణ కమిటీ అధ్యక్షులు గజవల్లి శ్రీనివాసరావు అన్నారు. ఘంటసాల 51 వర్ధంతి సందర్భంగా ఆల్ ఇండియా ఘంటసాల చైతన్య వేదిక ఆధ్వర్యంలో చీరాలలో ఘంటసాల విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో చీరాల ఘంటసాల విగ్రహ నిర్మాణ కమిటీ చైర్మన్ గజవల్లి శ్రీనివాసరావు, ఆల్ ఇండియా ఘంటసాల చైతన్య వేదిక వ్యవస్థాపక అధ్యక్షులు కోట వెంకటేశ్వర రెడ్డిలు మాట్లాడుతూ అమర గాయ కులు ఘంటసాల ఎల్లప్పుడు తెలుగు ప్రజల హృదయాల్లో నిలిచి ఉంటారని, ఆధునిక సాంస్కృతిక రంగం ప్రజలపై విషా ప్రభావం నింపుతుందన్నారు. ఘంటసాల అంటే కేవలం పాటలే కాదని ఉన్నత విలువలతో కూడిన సంగీ తాన్ని మనకు అందించిన ఘనత ఘంటసాలకే దక్కుతుందన్నారు. ఈ కార్యక్రమంలో అచ్యుతుని బాబురావు, ఎస్కె అజాద్, కొండ్రు రత్నబాబు, మిలటరీ శ్రీను, కాగిత మంగపతి, నాగిరెడ్డి, అప్పన్న, ఎస్. కాళిదాసు, పందింటి దేవిడ్, ప్రసాద్, కె. రాజేష్, బి. చినబాబు, ఎస్కె సుభాని, లీలాధర్ రాజు, సురేష్, జయరామిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్సీ అభ్యర్థి ఆలపాటి రాజా గెలుపునకు కృషి

విశాలాంధ్ర - చెరుకుపల్లి : ఈనెల 27వ తేదీన జరగనున్న ఎమ్మెల్సీ గ్రాడ్యుయేట్ ఎన్నికలలో కూటమి బలపరిచిన కృష్ణా-గుంటూరు జిల్లాల అభ్యర్థి ఆలపాటి రాజేంద్రప్రసాద్‌ను అధిక మెజార్టీతో గెలిపించాలని ఏపీపీ యుఎస్ఎంఎ రాష్ట్ర అధ్యక్షులు కొల సాని తులసి విష్ణు ప్రసాద్ అన్నారు. మంగళవారం ఆలపాటి గెలుపును కాంక్షిస్తూ మండల పరిధిలోని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల ఉపాధ్యాయులను కలిసి రాజా గెలుపునకు కృషి చేయాల్సిందిగా అభ్యర్థించారు. గూడ వల్లి బాలభారతి విద్యా విహార్ చైర్మన్ బృందావనం చారిని కలిసి చుట్టుపక్కల ఉన్న పాఠశాలలు సందర్శించారు. అదే విధంగా నడింపల్లి వనజా చంద్ర పబ్లిక్ స్కూల్ ఉపాధ్యాయులను, లిటిల్ హార్ట్స్ పబ్లిక్ స్కూల్ ఉపాధ్యాయులను కలిసి కరపత్రాలను పంపిణీ చేశారు. మొదటి ప్రాధాన్యత ఓటును రాజాకు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాల్సిందిగా కోరారు. ఈ కార్యక్రమంలో సిహెచ్ పార్థసారథి, శ్రీనివాస్, మండల పార్టీ అధ్యక్షుడు రామకృష్ణ, చెరుకుపల్లి పట్టణ పార్టీ అధ్యక్షుడు నాగుల పున్నారావు, విశ్వంశెట్టి శ్రీనివాసరావు, దివి రాంబాబు, కందుల వెంకటేశ్వరరావు, దివి శ్రీనివాసరావు తదితరులు ఉన్నారు.

అక్రమ విద్యుత్‌పై అధికారుల తనిఖీలు

విశాలాంధ్ర - చీరాల : చీరాలలోని డి2 సెక్షన్ పరిధిలో డివిజనల్ ఆపరేషన్, విజిలెన్స్ విభాగం ఆధ్వర్యంలో విద్యుత్ శాఖ అధి కారులు విస్తృత తనిఖీ లు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విద్యుత్ అధి కారులు 34 బృందాలుగా ఏర్పడి మొత్తం 151 మంది వినియోగదారులపై దర్యాప్తు చేపట్టి, రూ. 7 లక్షల 10 వేలు అపరాధ రుసుము విధించారు. ఈ తనిఖీలకు చీరాల డివిజనల్ కార్యనిర్వాహణ అధికారి బి. హరి ప్రసాద్‌రావు నేతృత్వం వహించగా అదనంగా వేటపాలెం, పర్చూరు డిప్యూటీ కార్యనిర్వాహణ అధికారులు పి. శ్రీనివాసులు, రమేష్, ఇతర ఏఈ, జేఈ లు పాల్గొన్నారు. ఈ ప్రత్యేక తనిఖీల ఉద్దేశ్యం అక్రమ విద్యుత్ వినియోగాన్ని అరికట్టడం, అవినీతిని నిరో ధించి, వినియోగదారులకు అవగాహన పెంచడమే నని, అధికారులు ఈ కార్యక్రమాన్ని క్రమం తప్ప కుండా నిర్వహించి, విద్యుత్ దుర్వినియోగాన్ని అరి కట్టేందుకు కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటామన్నారు.

రంగరాజన్‌పై దాడి ఉగ్రవాద చర్య

విశాలాంధ్ర - చీరాల రూరల్ : తెలంగాణా రాష్ట్రంలోని చిలుకూరు బాలాజీ దేవస్థానం అర్చక స్వామి రంగరాజన్‌పై రెండు రోజుల క్రితం దాడి చేసిన రామరాజ్యం నాయకుడు వీర రాఘవరెడ్డి చర్యలు ఉగ్రవాదాన్ని తలపిస్తున్నాయని బాపట్ల జిల్లా అర్చక సంక్షేమ సంఘం నాయకులు మండిపడ్డారు. చీరాలలో జరిగిన అర్చక సమావేశంలో కార్యదర్శి దిట్టకవి వాసుదేవ సంపత్ కుమార్, ఆచార్యులు కోశాధికారి వేదాంతం కిరణ్ కుమార్‌లు మాట్లాడుతూ రామరాజ్యం పేరుతో ఒక దళాన్ని ఏర్పరచుకొని శ్రీరాముని పేరుని అప్రతిష్ట పాలు చేస్తున్నారన్నారు. ధార్మిక వాదులు, అర్చకులు, పురోహితులపై దాడి హేయమైన చర్య అన్నారు. రాజ్యాంగ విరుద్ధంగా చట్టాన్ని ఉల్లంఘిస్తూ న్యాయ వ్యవస్థను సైతం కించపరిచేలా నిందిస్తూ ఆలయ అర్చకులు రంగరాజన్‌ని హింసించి వీడియోలు చేయటం ముమ్మాటికి ఉగ్రవాదాన్నే తలపిస్తోందన్నారు. వీరరాఘవ రెడ్డిని అదుపులోకి తీసుకున్న తెలంగాణ పోలీసులు అతని అనుచరగణాన్ని కూడా అరెస్టు చేసి, కఠిన శిక్షలు అమలు పరచి శాంతి భద్రతలను కాపాడాలని కోరారు.

- ప్రతిఘటన తప్పదు : ప్రముఖ పుణ్యక్షేత్రం చిలుకూరు బాలాజీ దేవస్థానం ప్రధాన అర్చకులు రంగ రాజన్‌పై దాడి చేసిన వీర రాఘవరెడ్డి, అతని రామరాజ్యం అనుచరగణంను అరెస్టు చేసి శిక్షించాలని క్షీరపురి బ్రాహ్మణ పరిషత్ సభ్యులు మంత్రిప్రగడ ఆంజనేయ శర్మ, కళ్యాణ్ శర్మ, బందా లక్ష్మీ ప్రసాద్, శనగవరపు నాగమల్లేశ్వరశర్మ, అప్పాజోస్యుల నారాయణ డిమాండ్ చేశారు. సనాతన వైదిక సంస్కృతి వారసులుగా ఉంటూ ధర్మ ఔన్నత్యాన్ని కాపాడటం కోసం తమ జీవితాలను అంకితం చేసుకుని భగవత్ భక్తిలో తరించే బ్రాహ్మణ సామాజికవర్గం వారిపై దాడులు చేస్తే ప్రతిఘటన తప్పదని హెచ్చరించారు.

రైతులు ఏపీ ఎఫ్ఆర్ పోర్టల్‌లో రిజిస్ట్రేషన్ చేయించుకోవాలి

విశాలాంధ్ర - యద్దనపూడి : రైతులు వ్యవసాయ శాఖకు సంబంధించిన అనేక సబ్సిడీ పథకాలు పొందాలంటే ఏపీ ఎఫ్ ఆర్ పోర్టల్‌లో రైతులు రిజిస్ట్రేషన్ చేయించుకోవాలన్నారు. మండలంలోని అనంతవరం, సూరవారి పల్లె గ్రామంలో పొలం పిలుస్తుంది కార్యక్రమం లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా పంటలను పరిశీ లించి రైతులకు పంటలపై అవగాహన కార్యక్రమం నిర్వ హించారు. రైతులు విత్తనములు, ఎరువులు, పురుగుమందులు, కొనేటప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలుపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో గుదే తారక రామారావు, కోయ సతీష్, కొరటాల వంశీకృష్ణ, నిమ్మల సాంబశివరావు, పోపూరి హనుమంత రావు, పోపూరి సాంబశివరావు, సగ్గా చంద్రశేఖర్, వ్యవసాయ శాఖ సిబ్బంది మధుప్రియ రైతులు తదితరులు పాల్గొన్నారు.

రైతు విశిష్ట సంఖ్యను నమోదు చేసుకోవాలి

విశాలాంధ్ర - పర్చూరు : రైతులు తమ భూమికి సంబంధించిన రైతు విశిష్ట సంఖ్యను నమోదు చేసుకోవాలని మండల వ్యవసాయ అధికారి రామ్మోహన్ రెడ్డి తెలి పారు. పొలం పిలుస్తోంది కార్యక్రమం మండలంలోని నూతలపాడు, పోతుకట్ల గ్రామంలో నిర్వహించారు. కార్యక్రమంలో రైతులకు శనగ పంటలో వచ్చు ఎండు తెగులు, వేరు కుళ్ళు తెగులు, తుప్పు తెగులు గురించి వివరించారు. పై తెలిపిన తెగుళ్ళకు రైతులు తప్పనిసరిగా తెగుళ్ళు మందులు పిచికారీ చేసుకోవాలని తెలియజేశారు. అదేవిధంగా స్వంత భూమి కలిగిన రైతులు తప్పనిసరిగా రైతు సేవ సిబ్బందిని సంప్రదించి ఫార్మర్ రిజిస్ట్రీ చేయించు కోవాలని, కేంద్ర ప్రభుత్వం భారతదేశంలోని భూయజమానులకు యూనిక్ ఐడి క్రియేట్ చేసి రైతులకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అందిస్తున్న అన్నదాత సుఖీభవ, పీఎంకిసాన్, మొదలగు పథకాలు సమర్థవంతంగా సక్రమంగా అమలు చేసే ఉద్దేశ్యంతో ఈ ఫార్మర్ రిజిస్ట్రీ కార్యక్ర మం మొదలుపెట్టినట్లు తెలిపారు. రైతులు అందరూ రైతు సేవ సిబ్బందిని సంప్రదించి రిజిస్టర్ చేయించుకోవల సిందిగా కోరారు. ఈ కార్యక్రమంలో రైతుసేవ సిబ్బంది, రైతులు తదితరులు పాల్గొన్నారు.

నేడు సర్వసభ్య సమావేశం

విశాలాంధ్ర - యద్దనపూడి : నేడు సర్వసభ్య సమావేశం నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో లక్ష్మీనారాయణ తెలిపారు. మధ్యాహ్నం 2 గంటలకు ఎంపీడీవో కార్యాలయంలో, ఎంపీపీ పి. రజిని అధ్యక్షతన జరుగుతుందని తెలిపారు. కావున అన్ని గ్రామాల సర్పంచులు, నాయకులు, అధికారులు, సచివాలయం సిబ్బంది, ఆయా గ్రామాల సమస్యలపై పూర్తి సమాచారంతో హాజరుకావాలన్నారు.

ర్యాగింగ్‌తో జీవితాలు అంధకారం : సీఐ

విశాలాంధ్ర - బాపట్ల : ర్యాగింగ్‌తో జీవితాలను అంధకారం చేసుకోవద్దని పట్టణ సీఐ రాంబాబు తెలిపారు. ఆచార్య ఎన్.జి రంగా అగ్రికల్చర్ యూనివర్సిటీ డాక్టర్ ఎన్టీఆర్ కాలేజ్ అఫ్ ఫుడ్ సైన్స్ అండ్ టెక్నాలజీ కళాశాలలో మంగళవారం యాంటీ ర్యాగింగ్ పై విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా బాపట్ల పట్టణ సీఐ రాంబాబు మాట్లాడుతూ విద్యార్థులు ర్యాగింగ్ కు పాల్పడితే చట్టపరంగా ఎలాంటి శిక్షలు ఉంటాయో వివరించారు. ప్రతి ఒక్కరు ర్యాగింగ్ కు దూరంగా ఉండి అందరు స్నేహపూరితమైన వాతావరణాన్ని కలిగి ఉండాలన్నారు. ర్యాగింగ్ కారణంగా కొంత మంది విద్యార్థులు కాలేజీలకు దూరం అవుతున్నారన్నారు. ర్యాగింగ్ వల్ల చాలా మంది విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారన్నారు. ర్యాగింగ్‌ను అరికట్టేందుకు పోలీసు శాఖ వైపు నుంచి అనేక కార్యక్రమాలు చేపడుతున్నామని చెప్పారు. ర్యాగింగ్ ట్రాప్‌లో ఎవరూ పడవద్దని హెచ్చరించారు. ర్యాగింగ్‌కు పాల్పడితే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. మీ తల్లిదండ్రులు మీ మీద పెట్టుకున్న ఆశయాలను మీరు నెరవేర్చే దిశగా ఉండాలని అన్నారు.ద్విచక్ర వాహనాలు నడిపేట ప్పుడు ప్రతి ఒక్కరు తప్పనిసరిగా హెల్మెట్ పెట్టుకుని నడపాలని సూచించారు. బాపట్ల పట్టణ ఎస్సై విజయ్ కుమార్ మాట్లాడుతూ యువత దేశానికి పట్టుకొమ్మలని వారు మంచి ఆలోచనలు కలిగి ఉండాలని సమాజాభివృద్ధికి తద్వారా దేశ అభివృద్ధికి తోడ్పడాలని విద్యార్థులకు విద్యార్థులందరూ తమ తోటి విద్యార్థులతో సోదర భావంతో మెలగాలని, సత్సంబంధాలు ఏర్పరచుకోవాలని తెలిపారు. ర్యాగింగ్‌కు పాల్పడి మీ జీవితాలను నాశనం చేసుకోవద్దని అన్నారు. లైసెన్స్ లేకుండా డ్రైవింగ్ చేయరాదని డ్రైవింగ్ చేస్తున్నపుడు పాటించవలసిన రహదారి నియమ నిబంధనలను విద్యార్థులకు వివరణాత్మకంగా వివరించారు. ఈ కార్యక్రమంలో కళాశాల అసోసియేట్ డీన్ యమ్ సర్దార్ బేగ్ ,అసిస్టెంట్ ప్రొఫెసర్ అరుణకుమారి, విద్యార్థులు పాల్గొన్నారు.

నాటుసారా విక్రయదారుల అరెస్టు

విశాలాంధ్ర - చీరాల రూరల్ : మండలంలో నాటు సారా విక్రేతలపై జిల్లా ఎక్సైజ్ అధికారులు మెరుపు దాడులు నిర్వహించారు. మండలంలోని తోటవారిపాలెం గ్రామంలో నాటు సారా విక్రయిస్తున్న సముద్రాల శాంతి, గండి గోపి అనే ఇరువురు వ్యక్తులను అరెస్ట్ చేసి వారి నుండి 18 లీటర్ల నాటు సారా స్వాధీనం చేసుకున్నారు. ఈ సందర్భంగా అసిస్టెంట్ ఎక్సైజ్ సూపరింటెండెంట్ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ నాటు సారా విక్రయాలను ఉపేక్షించేది లేదన్నారు.చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో చీరాల ఎక్సైజ్ సీఐ నాగేశ్వరరావు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వాసుపత్రిలో అందుబాటులోకి గుండెకు చికిత్స

విశాలాంధ్ర - రేపల్లె : రేపల్లె కమ్యూనిటీ హెల్త్ సెంటర్లో గుండెపోటుకు చికిత్స అందుబాటులో ఉందని వైద్యశాల సూపరింటెండెంట్ డాక్టర్ వి. సుధాకర్ తెలిపారు. ఛాతి నొప్పి వచ్చినపుడు కమ్యూనిటీ హెల్త్ సెంటర్లో ఈసీజీ తీసి గుంటూరు ప్రభుత్వ జనరల్ హాస్పిటల్ గుండె వైద్యుల సూచనల మేరకు అవసరం అయిన వారికి రక్తనాళంలో గడ్డకట్టిన రక్తమును కరిగించేటందుకు మొదటి గంటలోనే రూ.45వేలు విలువగల టెనెక్టప్లస్ ఇంజక్షన్ ఉచితంగా అందించనున్నట్టు తెలిపారు. అనంతరం గుంటూరు గవర్నమెంట్ జనరల్ హాస్పిటల్‌కి హాస్పిటల్లో గుండె విభాగానికి ప్రత్యేకమైన అంబులెన్స్‌లో తరలిస్తామని అన్నారు. ఈ సదుపాయాన్ని రేపల్లె పరిసర ప్రాంతాల ప్రజల అందరికీ తెలియజేస్తున్నామని, అవసరమైన వారు సద్వినియోగం చేసుకోవాలని కోరుతున్నారు. ఈ సందర్భంగా గుండెపోటు లక్షణాలు వివరించారు. ఛాతి నొప్పి, ఎడమ భుజం లాగడం, ఆకస్మిక ఆయాసం, ఆకస్మిక గుండె దడ, స్పృహ కోల్పోవడం వంటి లక్షణాలు కనిపిస్తాయి అన్నారు.ఈ కార్యక్రమంలో వైద్యశాల డాక్టర్లు, నర్సులు, సిబ్బంది పాల్గొన్నారు.

గాయపడ్డ రిక్షా కార్మికుడికి టిడిపి నేత పరామర్శ

విశాలాంధ్ర - చీరాల : చీరాల పట్టణంలో ఓ రిక్షా కార్మికుడు రిక్షా తీసుకొని రైలు పట్టాలు దాటి వెళ్తుండగా రైలు ఢీకొని తీవ్రంగా గాయపడ్డాడు. ఈ ఘటనను తెలుసుకున్న టిడిపి పట్టణ అధ్యక్షుడు గజవల్లి శ్రీనివాసరావు తక్షణమే చీరాల ఏరియా ఆసుపత్రికి వెళ్లి గాయపడిన కార్మికుడిని పరామర్శించారు. రిక్షా కార్మికుడికి ప్రాణహాని లేదని వైద్యులను సంప్రదించి నిర్ధారించుకున్న టిడిపి నేత,బాధితుడికి ధైర్యం చెబుతూ ప్రభుత్వం తరఫున ఆర్థిక సహాయం అందేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.ఎమ్మెల్యే మద్దులూరి మాలకొండయ్య దృష్టికి సమస్యను తీసుకెళ్లి, బాధితుడికి న్యాయం జరిగేలా కృషి చేస్తామని పట్టణ టీడీపీ అధ్యక్షుడు గజవల్లి శ్రీనివాసరావు తెలిపారు.ఇక బాధితుడికి మెరుగైన వైద్యం అందించేందుకు వైద్యులతో మాట్లాడి తక్షణ చికిత్స అందించాలని సూచించారు.ఈ సందర్భంగా టిడిపి కార్యకర్తలు, జనసేన, బీజేపీ అభిమానులు ఆసుపత్రికి చేరుకొని సంఘీభావం తెలిపారు.

314 మందికి ఫార్మర్ ఐడీలు

విశాలాంధ్ర - చీరాల రూరల్ : మండలంలోని వాద ప్రాంతంలో 24మంది, ఈపూరుపాలెం గ్రామంలో 120మంది, గవినివారిపాలెం గ్రామంలో 136మంది, చీరాల రూరల్‌లో 17మంది,పేరాలలో 17మంది మొత్తం 314 మంది రైతులు ఏపి ఎఫ్ఆర్ పోర్టల్‌లో తమ పేర్లు నమోదు చేయించుకుని ఫార్మర్ ఐడీలు పొందారని చీరాల మండల వ్యవసాయ అధికారి ఐ.సుమతి తెలిపారు. ప్రభుత్వ పథకాల లబ్ధి కోసం ప్రతి ఒక్క రైతు ఐడీ పొందాలని సూచించారు. మండలంలోని చీరాలనగర్, కొత్తపాలెం గ్రామ పంచాయతీల పరిధిలో పొలం పిలుస్తోంది కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ సహాయకులు లావణ్య, ధీరజ్,రైతులు పాల్గొన్నారు.

శబ్ద కాలుష్య నివారణకు పటిష్ట చర్యలు తీసుకోవాలి

విశాలాంధ్ర - బాపట్ల టౌన్ : రాత్రి సమయాలలో శబ్ద కాలుష్య బారి నుంచి పట్టణ ప్రజలను కాపాడాలని బాపట్ల బార్ అసోసియేషన్ అధ్యక్షులు విన్నకోట సత్యప్రసాద్ పేర్కొన్నారు. ఫోరంఫర్ బెటర్ బాపట్ల కార్యదర్శి డాక్టర్ పిసి సాయిబాబు,బార్ అసోసియేషన్ సభ్యులకుతో కలసి మంగళవారం జిల్లా ఎస్పీ తుషార్ డూడికి అర్జీ అందజేశారు. రాత్రి పది గంటల తర్వాత,ఉదయం 6 గంటల లోపు ఎలాంటి లౌడ్ స్పీకర్లకు అనుమతి మంజూరు చేయకుండా ఉండాలని వారు ఎస్పీకి తెలిపారు. ఈ సమయంలో విపరీతమైన శబ్ద కాలుష్యం వల్ల నిద్రకు దూరమై, ప్రజలు అనారోగ్య బారిన పడుతున్నారన్నారు. ప్రార్థన స్థలాల్లో లౌడ్ స్పీకర్ల వినియోగంపై నిషేధం విధిస్తూ గత నెలలో బాంబే హైకోర్టు ఇచ్చిన తీర్పును ఈ సందర్భంగా ఎస్పీకి గుర్తుచేశారు. లౌడ్ స్పీకర్ల వినియోగం తప్పనిసరి మత ఆచారమేమీ కాదని కోర్టు స్పష్టం చేసినట్లు తెలిపారు. శబ్ద విస్తరణకు ఉపయోగించే ధ్వని పరికరాలపై ఆంక్షలు విధించినట్లు పేర్కొన్నారు. జిల్లాలో కూడ ముఖ్యంగా రాత్రి వేళల్లో శబ్ద కాలుష్య నివారణకు పటిష్టమైన చర్యలు తీసుకోవాలని వారు విన్నవించారు. ఈ కార్యక్రమంలో ఫోరమ్ సభ్యులు గూడంశెట్టి వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

ప్రభుత్వ పథకాలకు రిజిస్ట్రేషన్ తప్పనిసరి

విశాలాంధ్ర - అద్దంకి : ప్రభుత్వ పథకాలకు రిజిస్ట్రేషన్ తప్పనిసరి అని మండల వ్యవసాయ అధికారి వెంకటకృష్ణ అన్నారు.మంగళవారం మండలంలోని పేరాయపాలెం,మోదేపల్లి గ్రామాలలో పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. ఏవో మాట్లాడుతూ ప్రతి రైతు తమ భూమి వివరాలతో రిజిస్ట్రేషన్ చేయించుకోవాలన్నారు. 14 అంకెలతో కూడిన నంబర్తో అన్ని వ్యవసాయ పథకాలు అమలు చేయాలని ప్రభుత్వం నిర్ణయించినట్లు తెలిపారు. రైతులందరూ ఈ నెల 15 లోపు పంట నమోదు చేయించుకోవాలన్నారు. ఉద్యాన శాఖ అధికారిని దీప్తి మాట్లాడుతూ తుంపర సేద్య పరికరాలు రాయితీపై అందిస్తున్నట్లు తెలిపారు.కార్యక్రమంలో గ్రామ వ్యవసాయ సహాయకులు దుర్గారావు,వ్యవసాయ విస్తరణ అధికారి కోటేశ్వరరావు పాల్గొన్నారు.

పొన్నపల్లి,నడింపల్లి గ్రామాల్లో పొలం పిలుస్తోంది

విశాలాంధ్ర - చెరుకుపల్లి : రబీ పంటకు రైతులందరూ తప్పకుండా ఈకేవైసీ చేయించుకోవాలని మండల వ్యవసాయ అధికారి ఎ.మహేష్‌బాబు అన్నారు. మంగళవారం మండల పరిధిలోని పొన్నపల్లి,నడింపల్లి గ్రామాలలో పొలం పిలుస్తోంది కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతు నమోదు ప్రక్రియ గురించి వివరించారు.కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వం సంయుక్తంగా చేపట్టిన ఈ రైతు నమోదు ప్రక్రియలో అందరూ రైతులు గ్రామ వ్యవసాయ సహాయకులను కలిసి తమ వివరాలను నమోదు చేయించుకోవాలన్నారు. నమోదు చేయించుకున్నట్లయితే పీఎం కిసాన్ అన్నదాత సుఖీభవ వంటి పథకాలు అందుతాయని అన్నారు. అలాగే పంట రుణం పొందాలన్నా, పంటకు భీమా కావాలన్నా ఈ నమోదు తప్పనిసరి అని తెలియజేశారు. కావున రైతులందరూ రైతు సేవా కేంద్రంలోని గ్రామ వ్యవసాయ సహాయకులను కలిసి ఆధార్ కార్డు జిరాక్స్,ఆధార్ లింక్ అయిన ఫోను,పొలం పాసు పుస్తకం,వన్ బి పత్రాలతో నమోదు చేయించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారి మిద్దె తిరుపతమ్మ, గ్రామ వ్యవసాయ సహాయకురాలు పి.స్వాగత లక్ష్మి,రైతులు పాల్గొన్నారు.

రక్తదానం ... ప్రాణదానం

విశాలాంధ్ర - బాపట్ల : జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవాల సందర్భంగా ఏపీఎస్ఆర్టీసీ కొత్త బస్టాండ్ వద్ద మంగళవారం రక్తదాన శిబిరం ఏర్పాటు చేశామని బాపట్ల డిపో మేనేజర్ బి. శ్రీమన్నారాయణ తెలిపారు. బాపట్ల ఏరియా హాస్పిటల్ డాక్టర్ కోటేశ్వరరావు వైద్య సిబ్బందితో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా డిపో మేనేజర్ మాట్లాడుతూ రక్తదానం వలన ఆపదలో వున్న మరొక ప్రాణాన్ని కాపాడటమే అన్నారు. అయన పిలుపు మేరకు డిపో లోని ఉద్యోగులు అదే స్ఫూర్తితో ముందుకు వచ్చి 20 మందికి పైగా రక్తదానం చేశారన్నారు. రక్తదానం చేసిన ప్రతి ఉద్యోగికి డిపో మేనేజర్ పేరు పేరున ధన్యవాదాలు తెలిపారు. ఏరియా హాస్పిటల్ డాక్టర్ టి.కోటేశ్వరరావు వారి సిబ్బందితో వచ్చి ఈకార్యక్రమమును నిర్వహించినందుకు బాపట్ల డిపో తరుపున డాక్టర్ కి, సిబ్బందికి ధన్యవాదములు తెలిపారు. ఈ కార్యక్రములో ట్రాఫిక్ ఇంచార్జి పి.నాగేశ్వరరావు, అసోసియేషన్ నాయకులు సిబ్బంది పాల్గొన్నారు.

గుండెకు భరోసా టెనెక్టిప్లెస్ ఇంజక్షన్లు

విశాలాంధ్ర - నిజాంపట్నం : గుండెకు సంబంధించిన సమస్యలు ఉంటే వెంటనే ఆసుపత్రికి రావాలని నిజాంపట్నం సామాజిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ చిన్న గురువులు అన్నారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ ముఖ్యంగా ఛాతీ నొప్పి, ఎడమ భుజం లాగడం, ఆయాసం, గుండె దడ, నీరసంగా ఉండడం, స్పృహ కోల్పోవడం వంటి లక్షణాలు ఉంటే గుండెపోటు ఉన్నట్లు గుర్తించాలన్నారు. ఈ లక్షణాలు ఉంటే వెంటనే అప్రమత్తమై దగ్గరలో ఉన్న ఆసుపత్రిలో వైద్యులను సంప్రదించాలని సూచించారు.ఎవరికైనా ఆకస్మికంగా గుండెపోటు వచ్చిన వారికి మొదటి గంటలోనే ప్రాణాపాయం నుంచి రక్షించేందుకు ప్రభుత్వం రూ.45 వేలు విలువైన టెనెక్టిప్లెస్ ఇంజెక్షన్లను ప్రభుత్వ ఆసుపత్రుల్లో అందుబాటులో ఉంచిందన్నారు.ఈ టెనెక్టిప్లెస్ ఇంజెక్షన్లు నిజాంపట్నం ప్రభుత్వాసుపత్రిలో అందుబాటులో ఉందని తెలిపారు.ఈ సౌకర్యాన్ని అందరూ సద్వినియోగించు కోవాలని ఆయన కోరారు.

సామూహిక చండీ హోమాలు

విశాలాంధ్ర - అద్దంకి : పట్టణంలోని నగరేశ్వర స్వామి దేవస్థానంలో మంగళవారం మాఘ పౌర్ణమి సందర్భంగా సామూహిక చండీ హోమాలు నిర్వహించారు. విజయవాడ నుండి వచ్చిన రుత్వికులు దంపతుల చేత హోమాలు జరిపించారు. బుధవారం శివపార్వతుల కళ్యాణం ఉంటుందని, అనంతరం భక్తులకు అన్నదాన కార్యక్రమం ఉంటుందని ఆలయ ప్రధాన పూజారి శర్మ తెలిపారు.

వైసీపీ జిల్లా అధికార ప్రతినిధిగా 'నరాల'

విశాలాంధ్ర - ఒంగోలు : వైసీపీ జిల్లా అధికార ప్రతినిధిగా నరాల రమాణారెడ్డి ఎంపికయ్యారు. ఈసందర్భంగా జిల్లా ఒంగోలు లోని వైయస్ఆర్‌సిపీ కార్యాలయంలో నరాల రమణా రెడ్డి మర్యాద పూర్వకంగా ఒంగోలు అసెంబ్లీ నియోజక వర్గ ఇంచార్జ్ చుండూరి రవి బాబు ని కలిసి సన్మానించారు. ఒంగోలు సిటీ అధ్యక్షులు కటారి శంకర్‌ని కలిసి సన్మానించారు. ఈ కార్యక్రమంలో రవీంద్రనాథ్ రెడ్డి,కార్పొరేటర్ ఖాన్ పాల్గొన్నారు.

అధ్యక్షులకు సన్మానం

విశాలాంధ్ర - పెద్ద దోర్నాల : దొండేటి నాగేశ్వర్‌రెడ్డినీ దోర్నాల మండల కన్వీనర్ గంటా వెంకట రమణారెడ్డి ఆధ్వర్యంలో సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వైసీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు యర్రగొండపాలెం నియోజకవర్గ శాసనసభ్యులు వైసీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి తాటిపర్తి చంద్రశేఖర్ ఆశీస్సులతో ప్రకాశం జిల్లా వైస్సార్సీపీ జిల్లా సెక్రటరీ ఆక్టీవిస్ట్ గా సింగా ప్రసాద్, వైస్సార్సీపీ ఐటి విభాగం అధ్యక్షులుగా దొండేటి నాగేశ్వరరెడ్డి నియమింపబడడంతో దోర్నాల మండల కన్వీనర్ ఘంటా వెంకట రమణారెడ్డి ఆధ్వర్యంలో నాయకులు కార్యకర్తలు వారిని శాలువాలతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు..

జూలై చివరి నాటికి అన్నవరప్పాడు రైల్వే అండర్ పాస్ బ్రిడ్జి

బ్రిడ్జి నిర్మాణాన్ని పరిశీలించిన ఎమ్మెల్యే దామచర్ల

విశాలాంధ్ర - ఒంగోలు : అన్నవరప్పాడు రైల్వే అండర్ పాస్ బ్రిడ్జిని జులై చివరి నాటికి పూర్తి చేసి ప్రజలకు అంకితం ఇస్తామని ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్ రావు పేర్కొన్నారు. ఒంగోలు నగర పరిధిలోని అన్నవరప్పాడు వద్ద రైల్వే అండర్ బ్రిడ్జి నిర్మాణ పను లను మంగళవారం ఎమ్మెల్యే పరిశీలించారు. ఈ సందర్భంగా దామచర్ల రైల్వే ఇంజనీర్ శ్రీని వాస్‌ను పనులు జరుగుతున్న తీరు గురించి అడిగి తెలుసుకు న్నారు. మ్యాప్ ద్వారా పనుల వివరాలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా దామచర్ల మాట్లాడుతూ ఎంతో కాలంగా అన్నవరప్పాడు ప్రజల కల సహకారం అవుతుందన్నారు. అండర్ పాస్ బ్రిడ్జి నిర్మాణం కారణంగా ఇల్లు కోల్పోతున్న 5 ఇళ్లవారికి రెండు సెంట్లు భూమితో పాటుగా, రైల్వే కాంట్రాక్టర్ ద్వారా ఇల్లు నిర్మించి ఇస్తామని హామీ ఇచ్చారు. 2016-17 సమయంలో అన్నవరప్పాడు, కరవది, సూరారెడ్డి పాలెం, టంగుటూరుల వద్ద 100% రైల్వే బ్రిడ్జి నిర్మాణానికి ఎస్టిమేషన్ తయారు చేయడంతో పాటుగా, డిజైన్లను పూర్తి చేశారన్నారు. ఆ తర్వాత ప్రభుత్వం మారటంతో పనులు నిలిచిపోయాయన్నారు. తిరిగి తాము అధి కారం లోకి వచ్చిన వెంటనే రైల్వే అండర్ పాస్ బ్రిడ్జిల నిర్మాణంపై ప్రత్యేక దృష్టి సాధించామన్నారు.

జులై చివరి నాటికి అన్నవరప్పాడు వందశాతం పనులు పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా ఇల్లు కోల్పోతున్న బాధితులు, రెండు సెంట్లు భూమి, ఇంటి నిర్మాణంపై హామీ ఇచ్చిన ఎమ్మెల్యే దామచర్లకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఒంగోలు నగర్ కార్పొరేషన్ కమిషనర్ వెంకటేశ్వరరావు, టిడిపి నాయకులు, కార్పొరేటర్లు పాల్గొన్నారు.

ఎస్సీ, ఎస్టీల విద్య, స్వయం ఉపాధికి బడ్జెట్‌లో కేటాయింపులు పెంచాలి

- రాష్ట్ర దళిత గిరిజన బడ్జెట్ వాచ్ కన్వీనర్ అల్లడి దేవకుమార్

విశాలాంధ్ర - ఒంగోలు : ఎస్సీ ఎస్టీల విద్య, స్వయం ఉపాధికి 2025-26 బడ్జెట్‌లో కేటాయింపులు పెంచాలని దళిత గిరిజన బడ్జెట్ రాష్ట్ర కన్వీనర్ అల్లడి దేవకుమార్ అన్నారు. మంగళవారం దళిత గిరిజన బడ్జెట్ వాచ్ ప్రకాశం జిల్లా సమావేశం ఒంగోలు పట్టణంలోని మల్లయ్య లింగం భవన్ నందు జిల్లా కన్వీనర్ దార్ల కోటేశ్వరరావు అధ్యక్షతన జరిగినది. ముఖ్య అతిథి లు అల్లడి దేవకుమార్ మాట్లాడుతూ ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలను ఇంటర్మీడియట్‌లో అడ్మిషన్ కోసం 12000 సీట్లు అందుబాటులో ఉండగా, సుమారు 30 వేల దరఖాస్తులు ప్రతి సంవత్సరం వచ్చినాయని, అంటే 27,000 మంది విద్యార్థులు గురుకులాల్లో చదువుకునే అవకాశం ప్రతి సంవత్సరం కోల్పోతున్నారని వీరిలో బాలికలు డ్రాప్ అవుట్స్‌గా నిలిచిపోతున్నారని, ప్రభుత్వం ఈ అంశాలను దృష్టిలో పెట్టుకొని ప్రతి సంవత్సరం 20 కొత్త గురుకుల పాఠశాల నిర్మించి వాటికి అవసరమైన బడ్జెట్ ను కేటాయించాలని ఆయన తెలియజేశారు. దళిత హక్కుల పోరాట సమితి రాష్ట్ర కార్యదర్శి కరువది సుబ్బారావు మాట్లాడుతూ గతంలో ఎస్సీ ఎస్టీలకు భూమి కొనుగోలు పథకాన్ని సంవత్సరానికి 500 కోట్లు బడ్జెట్ లో నిధులు కేటాయించి భూములేని ఎస్సీ ఎస్టీ కుటుంబాలకు భూమిని ప్రభుత్వమే కొని రిజిస్ట్రేషన్ చేయించిందని అన్నారు. ఎస్సీ ఎస్టీ కార్పొరేషన్ ద్వారా అందించే స్వయం ఉపాధి పథకంలో ఎన్. ఎస్. కే. ఎఫ్. డి.సి, ఎన్ఎస్ఎఫ్‌డిసి, ఎన్,ఎస్,ఎఫ్ప్.సి పథకాలను పున్న పున: ప్రారంభించి అమలులోకి తీసుకురావాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు . కుల వివక్ష పోరాట సమితి జిల్లా ప్రధాన కార్యదర్శి బి. రఘురాం మాట్లాడుతూ ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ చట్టం అమలు తీరును ఎస్.సి,ఆర్.డి 20-21 నివేదికను పరిశీలిస్తే ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ చట్టంపై రాష్ట్ర ప్రభుత్వం ప్రతి సంవత్సరం రెండుసార్లు జనవరి, జూలై నెలలో ముఖ్యమంత్రి అధ్యక్షతన సమావేశం నిర్వహించాలని ఆయన కోరారు. లిబరేషన్ కాంగ్రెస్ పార్టీ నాయకులు బుద్ధ కోటి మాట్లాడుతూ ప్రతి జిల్లాలో ఎస్సీ ఎస్టీ విద్యార్థుల కొరకు ఒక బాలుర,బాలిక రెసిడెన్షియల్ డిగ్రీ కళాశాల గురించి అందుకొరకు బడ్జెట్లో నిధులు కేటాయించాలని రాష్ట్ర విశ్వవిద్యాలయాలలో చదువుతున్న ఎస్సీ ఎస్టీ రీసెర్చ్ స్కాలర్స్ కి ఉపకార వేతనాలు ప్రవేశపెట్టాలని ఆయన తెలియజేశారు. ఇండియన్ లేబర్ పార్టీ రాష్ట్ర అధ్య క్షులు దాసరి సుందరం మాట్లాడుతూ ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసులలో ఎఫ్ఐఆర్ అయిన వెంటనే రిలీఫ్ అందేలా చర్యలు తీసుకొని దానికి సంబం ధించిన బడ్జెట్ను కేటాయించాలని వారు డిమాండ్ చేశారు. బహుజన సమాజ్ పార్టీ నాయకులు పేరం సత్యం మాట్లాడుతూ ఎస్సీ ఎస్టీ ప్రజలకు జిల్లాలో అనేక గ్రామాలలో స్మశాన స్థలాలు లేవని, జీవో నెంబర్ 1 2 3 5 ఎక్కడ సక్రమంగా ఈ దుస్థితి ఏర్పడుతుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ కలెక్టర్ పి పేరయ్య, దళిత గిరిజన బడ్జెట్ వాచ్ జిల్లా చైర్మన్ గురజాల రాజేశ్వరరావు, భాం˘తీయ జై కిసాన్ పార్టీ నాయకులు ఎస్ మోహన్ రావు, యానాది సేవా సంఘం ఐక్యవేదిక ప్రధాన ఆర్టీఫిషియల్ టి హరిబాబు, పౌర సమాజ నాయ కులు గుమ్మల్ల నరసింహారావు, డిబిఆర్ సి ఏరియా కోఆర్డినేటర్లు గుంటూరు నాగమణి, గుత్తి కోటేశ్వర రావు, తప్పెట డేవిడ్ వివిధ స్వచ్ఛంద సంస్థల ప్రతి నిధులు, ప్రజా సంఘాల నాయకులు పాల్గొన్నారు.

విద్యార్థులకు పరీక్ష సామగ్రి పంపిణీ

విశాలాంధ్ర - **బేస్తవారిపేట :** గిద్దలూరు ఆర్టీసీ డిపోలో పనిచేస్తున్న కండక్టర్ శివశంకర్ నాయుడు బేస్తవారిపేట మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలుర, బాలి కోన్నత పాఠశాలలో 10వ తరగతి చదువుతున్న 23 మంది విద్యార్థులకు పరీక్షా సామాగ్రి పంపిణీ చేశారు. రాచర్ల మండలం రాచర్ల గ్రామానికి చెందిన సామాజిక సేవా కార్యకర్త, కండక్టర్ శివ శంకర్ నాయుడు ప్రతి రోజు కంబం నుండి చిన్న ఓబినేనిపల్లి, పెద్ద ఓబినేనిపల్లి మీదుగా రెట్లపల్లికి డ్యూటీకి వెళ్తుండేవాడు. ఈ క్రమంలో ఆయా గ్రామాలకు చెం దిన విద్యార్థులకు పరీక్షా సామాగ్రిని పంపిణీ చేసి, 10వ తరగతి పరీక్షలలో ఉత్తమ ప్రతిభను కనపరిచి మీ ఊరికి, తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. అలాగే ఆర్టీసీని ఆదరిస్తూ, బస్సులలో ప్రయాణిస్తూ, గమ్యస్థానాలకు చేరుతూ, విద్యను అభ్యసిస్తున్న విద్యార్థులకు ధన్యవాదాలు తెలిపారు. మూడు సంవత్సరాలుగా తను డ్యూటీ చేసే బస్సులో వస్తున్న విద్యార్థులకు ఈ సామాగ్రి పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులు శంకర్ నాయుడుకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డ్రైవర్ ఆనందరావు, విద్యార్థులు పాల్గొన్నారు.

బెల్ కంపెనీకి వీవీప్యాట్లు, బ్యాలెట్ యూనిట్లు

విశాలాంధ్ర-ఒంగోలు : స్థానిక మామిడిపాలెంలోని గోదాములో ఉన్న గత ఎన్నికలలో పనిచేయని వి.వి.ప్యాట్లు, బ్యాలెట్ యూనిట్లు, కంట్రోల్ యూనిట్లను మంగళవారం బెంగళూరులోని బెల్ కంపెనీకి అధికారులు పంపించారు. జిల్లా రెవెన్యూ అధికారి శ్రీ.బి.చిన ఓబులేసు ఆధ్వర్యంలో రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో అధికారులు ఈ ప్రక్రియను నిర్వహించారు. జిల్లాలోని అన్ని నియోజకవర్గాలకు సంబంధించి వీవీ.ప్యాట్స్ 35, బ్యాలెట్ యూనిట్స్ 16, కంట్రోల్ యూనిట్స్ 10 కలిపి మొత్తం 61 యూనిట్లను బెల్ కంపెనీకి పంపించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎన్నికల విభాగ సూపరింటెండెంట్ రాజ్యలక్ష్మి, రాజకీయ పార్టీల ప్రతినిధులు అధికారులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర epaper.visalaandhra.com బుధవారం 12 । ఫిబ్రవరి । 2025

సీఎం సహాయనిధి పేదలకు అభయహస్తం

విశాలాంధ్ర - బాపట్ల : నియోజకవర్గ వ్యాప్తంగా అర్హులైన ఆరుగురికి వైద్య ఖర్చుల సహాయార్థం ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు సంక్షేమ నిధి సీఎం రిలీఫ్ ఫండ్ నుండి వచ్చిన సీఎంఆర్ఎఫ్ చెక్కులను మంగళవారం లబ్ధిదారులకు ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ మాట్లాడుతూ గత 5 ఏళ్లలో వైసీపీ ప్రభుత్వం ఆరోగ్య శ్రీ వ్యవస్థను పూర్తిగా నిర్వీర్యం చేసిందన్నారు. సకాలంలో సీఎంఆర్ ఎఫ్ చెక్కులు, ఎల్వోసీలు అందించకుండా పేదల ప్రాణాలతో చెలగాటం ఆడారన్నారు. కానీ కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఓవైపు ప్రభుత్వ వైద్య వ్యవస్థను బలోపేతం చేస్తూనే, వివిధ అనారోగ్య సమస్యలతో బాధపడుతున్న పేద కుటుంబాలకు వైద్యఖర్చులు భారం కాకుండా సకాలంలో సీఎంఆర్ఎఫ్ చెక్కులు, ఎల్వోసీలు అందజేస్తూ వారి ఆరోగ్యానికి బాసటగా నిలుస్తోందన్నారు. ఇది పేదల ప్రభుత్వం వారి ఆరోగ్యాలకు భరోసానిచ్చే మనసున్న ప్రభుత్వం అని ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ తెలిపారు.

ఆలపాటి రాజాని గెలిపించండి : ఎమ్మెల్యే వేగేశన

విశాలాంధ్ర -బాపట్ల : ఉమ్మడి గుంటూరు-కృష్ణ జిల్లాల ఎన్నికలు త్వరలో జరగనున్న నేపథ్యంలో పట్టణంలోని 32వ వార్డులో ఎమ్మెల్యే వేగేశన నరేంద్రవర్మ ఇంటింటికి వెళ్లి కరపత్రాలను అందజేసి కూటమి ఎమ్మెల్సీ అభ్యర్థి ఆలపాటి రాజేంద్రప్రసాద్‌ని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బాపుడా చైర్మన్ సలగల రాజశేఖర్ బాబు, ఎమ్మెల్సీ ఎన్నికల పరిశీలకులు రూపానందరెడ్డి, బాపట్ల నియోజకవర్గ పరిశీలకులు బొంతు శివ సాంబిరెడ్డి, బాపట్ల పార్లమెంట్ తెలుగు యువత కార్యదర్శి అడే వంశీ, జనసేనపార్టీ నియోజకవర్గ సమన్వయకర్త నామన వెంకట శివన్నారాయణ, మందపాటి ఆంధ్రేయ, బిజెపి నాయకులు బాల నారాయణ తెలుగుదేశం, జనసేన, బిజెపి నాయకులు, కార్యకర్తలకు తదితరులు పాల్గొన్నారు.

చట్టాలపై అవగాహన ఉండాలి

విశాలాంధ్ర - అద్దంకి : విద్యార్థినిలు రాజ్యాంగం మహిళలకు కల్పించిన చట్టాలు, హక్కులపై అవగాహన కలిగి ఉండాలని సిఐ సుబ్బరాజు అన్నారు. మంగళవారం స్థానిక రాయల్ జూనియర్ కళాశాలలో మహిళల హక్కులు, చట్టాలపై విద్యార్థినిలకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. మంచి ప్రవర్తనతో చదువుకొని ఉన్నత స్థానంలో స్థిరపడి తల్లిదండ్రులకు పేరు తీసుకురావాలని సూచించారు.

వెండి యజ్ఞోపవీతం సమర్పణ

విశాలాంధ్ర - చెరుకుపల్లి : మండలంలో బెల్లంవారిపాలెం గ్రామానికి చెందిన వెలగపూడి రథం ప్రకాష్, శ్రీహర్ష దంపతులు గూడవల్లి గ్రామంలో వేంచేసి ఉన్న శ్రీరాజ్యలక్ష్మి సమేత లక్ష్మీనరసింహా స్వామి దేవస్థానంలో స్వామివారికి 188 గ్రాముల వెండి యజ్ఞోపవీతాన్ని దేవస్థాన చైర్మన్ బృందావనం హైగ్రీవాచార్యులకు అందించారు. యజ్ఞోపవీతాన్ని స్వామికి అలంకరించి ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థప్రసాదాలు అందించారు.

చెడు వ్యసనాలకు విద్యార్థులు, యువత దూరంగా ఉండాలి

డీఎస్పీ ఈశ్వర్ సాయి

విశాలాంధ్ర - కనిగిరి : పట్టణంలోని ఏపీ మోడల్ స్కూల్‌కి మంగళవారం విజేత కాలేజీ కరస్పాండెంట్, మానవత సమస్త ఉపాధ్యక్షులు పసుపులేటి అరుణోదర్ అధ్యక్షతన మానవత సమస్త ఆధ్వర్యంలో కనిగిరి సబ్ డివిజన్ డీఎస్పి ఈశ్వర్ సాయి ప్రింటర్‌ను వైస్ ప్రిన్సిపల్ రమణయ్యకి అందజేశారు. ఈ సందర్భంగా డీఎస్పి మాట్లాడుతూ ప్రస్తుత కాలంలో విద్యార్థులు సెల్ ఫోన్ లకు అలవాటు పడి వాటికి బానిసలుగా మారుతున్నారని సెల్ ఫోన్ లో పబ్జి, రమ్మీ వంటి ఆన్లైన్ గేమ్స్ ఆడి డబ్బుతో పాటు వారి ఆరోగ్యాన్ని కూడా కోల్పోతున్నారని నేటి విద్యార్థులే రేపటి దేశ భవిష్యత్తుకు పునాదులని విద్యార్థులు యువత ఆన్లైన్ గేమ్స్, డ్రగ్స్ వంటి మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని ఆయన విద్యార్థులకు సూచించారు. అనంతరం వైస్ ప్రిన్సిపాల్ రమణయ్య మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలను ప్రోత్సహిస్తున్న మానవతా సంస్థకి ఈ కార్యక్రమానికి విచ్చేసిన డీఎస్పీ ఈశ్వర్ సాయికి ధన్యవాదాలు తెలిపారు. మోడల్ స్కూల్ హాస్టల్ కనిగిరి టౌన్‌కి దూరంగా ఉన్నందున ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చూసేందుకు రాత్రివేళలా ఒక గార్డుని నియమించమని డీఎస్పిని కోరగా ఆయన సానుకూలంగా స్పందించి ఏర్పాటు చేస్తామని తెలిపారు. అనంతరం మోడల్ స్కూల్ చైర్మన్ పందిటి మోహన్, మానవతా సంస్థ చైర్మన్ సోమిశెట్టి శ్రీ వాసులు శాలువా కప్పి డీఎస్పీని సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎన్ హెచ్ ఆర్ సి జాతీయ కో కన్వీనర్ గుత్తి శ్రీధర్ మానవతా సంస్థ చైర్మన్ సోమిశెట్టి శ్రీనివాసులు, అధ్యక్షులు తానిగుండాల శ్రీనివాస్ రెడ్డి, కోశాధికారి ఆదిచర్ల వెంకటేశ్వర్లు, జాయింట్ డైరెక్టర్ కోమటి గుంట్ల బాబురావు, శ్రీనివాసరావు, నీలిశెట్టి గురవయ్య, తులసి, కానిస్టేబుల్ నాయక్, హాస్టల్ వార్డెన్ తదితరులు పాల్గొన్నారు.

అథ్లెటిక్స్‌లో వెంకటరామారావు ప్రతిభ

విశాలాంధ్ర - బాపట్ల : 44వ నేషనల్ మాస్టర్ అథ్లెటిక్స్ ఛాంపియన్‌షిప్ 2025 ఆర్గనైజర్ యువరాణి అథ్లెటిక్స్ కమిటీ హల్వార్ రాజస్థాన్‌లోని రాజు ఋషి కాలేజీ గ్రౌండ్‌లో ఈ నెల 6,7,8 తేదీలలో నిర్వహించిన అథ్లెటిక్స్‌లో పట్టణంలోని భీమావారిపాలెంకు చెందిన 87 ఏళ్ల వయసు ఉన్న లేళ్ల వెంకట రామారావు జావలింగ్‌త్రోలో బంగారు పతకం, డిస్కస్‌త్రో, షార్ట్ పుట్‌లో కాంస్య పతకాలు సాధించారు. రాజస్థాన్ జీత్ కౌర్ ఆర్గనైజింగ్ సెక్రటరీ చేతులు మీదుగా కాంస్య పతకాలు అందుకున్నారు. ఈయన ఇప్పటి వరకు జాతీయ, అంతర్జాతీయ పోటీలలో పాల్గొని గోల్డ్ మెడల్స్-96. సిల్వర్-40, కాంస్య పథకాలు-20 సాధించారని మంగళవారం ఆయన వివరించారు. ఈ సందర్భంగా ఆయనను పలువురు అభినందించారు.

జడ్పీ హైస్కూల్లో సామాజిక తనిఖీ

విశాలాంధ్ర - నిజాంపట్నం : నిజాంపట్నం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మంగళవారం సామాజిక తనిఖీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అధికారులుగా మచిలీపట్నం జిల్లా నుండి ధనుంజయ్, శ్రీనివాస్‌లు హాజరై పాఠశాలలో అన్ని వసతులు, రికార్డులను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా పలు సూచనలు చేశారు. పాఠశాల ప్రహరీ ఎత్తు పెంచాలని సూచించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ ఉపాధ్యా యులు, తల్లిదండ్రులు సమిష్టిగా భాధ్యత తీసుకొని విద్యార్థుల సమస్యలను పరిష్కరించాలని చెప్పారు. పాఠశాలలో మంచి నాణ్యమైన విద్యతో పాటు క్రమశిక్షణ, మంచి విలువతోకూడిన విద్యను అందించాలని సూచించారు. విద్యార్థులకు మోటివేషన్ క్లాసులు నిర్వహించాలని, నైతిక విలువలు నేర్పించా లని సూచించారు. అలాగే ఎన్ఎంఎంఎస్ స్కాలర్షిప్స్, ఐఐఐటి సీట్లు సాధించడంలో పాఠశాల విద్యార్థులు ముందంజలో ఉండటాన్ని ప్రత్యేకంగా కృషి చేసిన ప్రధానోపాధ్యాయులు పి. శివన్నారాయణ, ఉపాధ్యాయులను అభినందించారు.

జిల్లా నెట్ బాల్ జూనియర్ జట్లు ఎంపిక

విశాలాంధ్ర - దొనకొండ : జిల్లా నెట్‌బాల్ అసోసియేషన్ అధ్యక్షులు క్రిష్ణారెడ్డి, కార్యదర్శి ఐపీ రాజు ఆధ్వర్యంలో స్థానిక జడ్పీలో మంగళవారం జూనియర్ జట్లు ఎంపిక జరిగింది. జిల్లాలోని పలు పాఠశాలల నుండి పాల్గొన్న క్రీడాకారుల్లో ప్రతిభ చూపిన వారిని జిల్లా జట్లుకు ఎంపిక చేశామని, ఈ నెల 16న ఈస్ట్ గోదావరి జిల్లా రావులపాలెంలో జరుగు రాష్ట్ర స్థాయి పోటీల్లో ఈ జట్లు ఆడనున్నట్లు అసోసియేషన్ అధ్యక్షులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇన్‌చార్జి హెచ్ఎం గోలి కోటేశ్వరరావు, వ్యాయామ ఉపాధ్యాయులు కె. నరసింహారావు పాల్గొన్నారు.

లేనిపోని ఆరోపణలతో రాజకీయ కక్ష

- హైకోర్టును ఆశ్రయించిన వీఓఏ సురత్న జయంతి

విశాలాంధ్ర -కర్లపాలెం : కక్షగట్టి లేని పోని ఆరోపణలు చేస్తూ నా పరు వుకు భంగం కలిగించారంటూ మండలం లోని నర్రావారిపాలెం పంచాయతీ యానిమేటర్ కొండమూడి సురత్న జయంతి మంగళవారం హైకోర్టును ఆశ్రయించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ 25 సంవత్సరాల నుంచి తాను యానిమేటర్‌గా పనిచేస్తున్నానని తనపై లేనిపోని ఆరోపణలతో రాజకీయ కక్షగట్టి దురుద్దేశంతో తనను అకారణంగా తొలగించారని తెలిపారు. అంతేకాకుండా తనపై అవినీతి ఆరోపణలు చేసి ఏపీఎం శ్రీనివాసరెడ్డి పలువురు తన పరువుకు భంగం కలిగిస్తున్నారని తెలిపారు. పలుమార్లు జిల్లా అధికారులకు ప్రజాసమస్యల పరిష్కార వేదికలో జిల్లా కలెక్టర్ వెంకటమురళికి లిఖిత పూర్వకంగా ఫిర్యాదు చేశనన్నారు. అయినా నన్ను మానసిక క్షోభకు గురిచేస్తున్నారని తెలిపారు. అలాగే మానవ హక్కుల సంఘానికి కూడా ఫిర్యాదు చేశారు. దీనిపై విచారణ చేసి బాధ్యులైన వారిపై చర్యలు తీసుకోవాలని ఆమె పిటిషన్‌లో పేర్కొన్నారు.

రెవెన్యూ సదస్సుల వినతుల

పరిష్కారంపై ప్రత్యేక దృష్టి

విశాలాంధ్ర - తాళ్లూరు: ప్రభుత్వం రెవిన్యూ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన రెవెన్యూ సదస్సులలో రైతుల నుండి వచ్చిన వినతుల పరిష్కారంపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించినట్లు స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ విజయ్ జ్యోతి కుమారి తెలిపారు. తాళ్లూరు మండలంలో రెవిన్యూ సదస్సులలో వచ్చిన దరఖాస్తుల వివరాలను ఆమె మంగళవారం పరిశీలించారు. సదస్సులలో వివిధ సమస్యలపై 263 వినతులు రాగా అందులో 188 పరిష్కరించినట్లు తహసీల్దార్ ఇమ్మానియేల్ రాజు తెలిపారు. 75 పరిష్కారం కావాల్సి ఉందని అందులో 41 రెవెన్యూ సమస్యలు, 18 సర్వేకి సంబంధించిన సమస్యలుగా గుర్తించినట్లు చెప్పారు. పరిష్కరించిన సమస్యలలో ఏవైనా లోపాలు ఉన్నాయా అనే విషయాలను ప్రత్యేక డిప్యూటీ కలెక్టర్ ఆయా ఫైల్స్‌ను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ ప్రశాంత్, విఆర్ఓ పాల్గొన్నారు.